**ఏజెన్సీ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించండి**




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

**మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భాష్పావాయువు ప్రయోగం**




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 356 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 20 డిసెంబర్ 2024




# ఫార్ములా-ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు

- ఏ-1గా కేటీఆర్

**హైదరాబాద్,19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫార్ములా–ఈ కార్ రేసింగ్‌పై ఏసీబీ కేసు నమోదు చేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏ1గా, ఐఏఎస్ ఆఫీసర్ అరవింద్ కుమార్‌ను ఏ2గా పేర్కొంటూ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. ఓ ప్రయివేటు కంపెనీ సీఈవో బీఎల్ఎన్ రెడ్డిని కూడా నిందితుల జాబితాలో చేర్చారు ఏసీబీ అధికారులు. కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఇటీవల అనుమతించిన సంగతి తెలిసిందే. గవర్నర్ అనుమతితో చర్యలకు కాంగ్రెస్ సర్కార్ ఉపక్రమించింది.

# మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

2లో

# ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

- అవినీతి అక్రమాలను వెలికి తీస్తామని వెల్లడి
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన

**హైదరాబాద్,19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఔటర్ రింగు రోడ్డు టెండర్లపై విచారణకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఓఆర్ఆర్ పై విచారణ జరిపేందుకు సిట్ ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు. సభ్యుల ఆమోదంతో విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. ఓఆర్ఆర్ టెండర్ల లీజుపై విచారణకు సిట్ ఏర్పాటు చేస్తామని, త్వరలోనే విధివిధానాలు ప్రకటిస్తామని అన్నారు. ఓఆర్ఆర్ పై జరపాలని హరీష్ రావు కోరడం అభినందనీయమని అన్నారు. ఓఆర్ఆర్ టెండర్లను ఎన్నికలకు హడావిడిగా, అప్పణంగా తక్కువ కట్టబెట్టారని విమర్శించారు. రూల్స్



లేకుండా హడావిడిగా అప్పనంగా ఎవరికో కట్టబెట్టారని, దేశం విడిచి పారిపోవాలనే ఓఆర్ఆర్ టెండర్లను అమ్ముకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం తీవ్ర స్థాయిలో

వివరాలు 2లో

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే : కేటీఆర్

**హైదరాబాద్,డిసెంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వా ల్సిందేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పురపాలక, జీహెచ్ఎంసీ, పంచాయ తీరాజ్ చట్ట సవరణ బిల్లుల్లో ఈ అంశం లేదని చెప్పారు. మూడు బిల్లులకు బీఆర్ఎస్ తరఫున సవరణలు ప్రతిపాది స్తున్నా మని తెలిపారు. తమ సవరణలను ఖచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అసరమైతే సభలో డివిజన్‌కు కూడా పట్టుబడుతామని స్పష్టం చేశారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. నవంబర్‌లోగా కులగణన పూర్తి చేస్తా మని అధికారపార్టీ చెప్పిందన్నారు. కులగణనపై



తేల్చకుండా చట్ట సవరణకు అసెంబ్లీలో ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 శాతానికిపైగా ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తున్నారని విమర్శి ంచారు. 42 శాతం రిజర్వేషన్లు ప్రస్తావిం చకపోవడం బీసీలను మోసం చేయడమేనని ఆరోపించారు.




# రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

**న్యూఢిల్లీ,డిసెంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెం ట్‌లో బీజేపీ, ఇండియా కూటమి నేతల మధ్య తోపులాట జరిగిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని బీజేపీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఇవాళ ఇండియా కూటమి పార్లమెంట్ ఆవరణలో ప్రొటెస్ట్ నిర్వహించింది. ఆ సందర్భంలో రెండు వర్గాల మధ్య ఘర్షణాత్మక సంఘటనలు జరిగాయి. బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు. మరో వైపు గాయపడ్డ బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లడారు. వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఆర్ఎంఎల్ ఆస్పత్రిలో ఆ ఇద్దరూ చికిత్స పొందుతున్నారు. పార్లమెంట్‌లో వార్ సీన్ క్రియేట్ అయ్యింది. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీల మధ్య తోపు లాట జరిగింది. రాహుల్ గాంధీ

వివరాలు 2లో

# బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం



- తాము చేసిన అప్పుల్లో వడ్డీలకే ఎక్కువ చెల్లింపులు
- ఆర్థికస్థితిపై స్వల్పకాలిక చర్చలో డిప్యూటి సిఎం భట్టి
- అప్పులపై సభను తప్పదోవ పట్టిస్తున్నారన్న హరీష్

**హైదరాబాద్,డిసెంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీలో అప్పులు, వాటి చెల్లింపులపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ చర్చలో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ..తాము అధికారంలోకి వచ్చినప్పుడు ఆర్థిక పరిస్థితిపై శ్వేత పత్రం విడుదల చేశామని తెలిపారు. మొత్తం అప్పు 6 లక్షల 71 వేల కోట్లు ఉంది.. చేసిన అప్పులు సరిగా చెప్పలేదు.. సభను తప్పుదోవ పట్టించారని ప్రతిపక్షం తప్పు పట్టిందని అన్నారు. అంతేగాకుండా తాము చేసిన అప్పులకన్నా, వడ్డీలు కట్టడానికే ఎక్కువ మొత్తం వెచ్చించాల్సి వస్తోందని అన్నారు. ఏడాదిలో మీరు అప్పులు చేశారంటూ సభ్యులు ప్రశ్నించారు.. అప్పులపై హరీష్‌రావు అనేక ఆరోపణలు చేశారన్నారు. తాను చెప్పే వివరాలు తప్పని ఆర్బీఐ పేరుతో కొన్ని పత్రాలు చూపిస్తున్నారు.. ఉన్నవి లేనట్టు.. లేనివి ఉన్నట్లు చెప్పడం హరీష్ రావుకు వెన్నతో పెట్టిన విద్య అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు పెండింగ్ బిల్లులే రూ.40వేల 150 కోట్లు పెట్టారు.. అప్పులు, పెండింగ్ బిల్లులు కలిపితే రూ.7లక్షల 19వేల కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక లక్ష కోట్లు అప్పు చేశామని.. తాము ఏం చేయలేదని ఆరోపిస్తున్నారని డిప్యూటీ సీఎం అన్నారు. ఏడాదిలో తాము చేసిన అప్పుల వివరాలను సభ దృష్టికి తీసుకొస్తున్నాం.. రూ.52 వేల 118 కోట్లు అప్పు చేశాం.. రూ. 26 వేల కోట్లు వడ్డీ చెల్లించామని తెలిపారు. రూ. 8855 కోట్లు అదనంగా

వివరాలు 2లో

# క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్



**హైదరాబాద్,డిసెంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):**కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాతను భాజపా అవమానిస్తే భారాస ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు. అంబేద్కర్‌పై భాజపా వైఖరిని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీ వ్యవహారంలో భారాస వైఖరి ఏంటని ప్రశ్నించారు. అంతకుముందు అసెంబ్లీ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు ధర్నా నిర్వహించారు. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో

# నటుడు మోహన్‌బాబుకు షాక్

- ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ







# అనారోగ్యంతో బలగం మొగిలయ్య మృతి

PCW తెలుగు దినపత్రిక

శుక్రవారం 20 డిసెంబర్ 2024

# అనారోగ్యంతో బలగం మొగిలయ్య మృతి



**వరంగల్,డిసెంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):** బలగం సినిమాలో క్లైమాక్స్ లో ఆయన పాడిన పాట కోట్లాది మందిని ఏడిపించిన బలగం మొగిలయ్య ఇకలేరు.కొన్ని రోజులుగా కిడ్నీలు ఫేయిల్యూరై.. తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన వరంగల్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ క్రమంలో ఆరోగ్య పరిస్థితి విషమించ దంతో గురువారం తెల్లవా రు,జామున మరణించారు. ఆయన వయస్సు 67 సంవత్సరాలు. మొగిలయ్య వైద్య ఖర్చుల నిమిత్తం బలగం డైరక్టర్ వేణు, చిత్ర యూనిట్ తో పాటు ప్రభుత్వం కూడా ఆర్థిక సాయం అందించింది.తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో విడుద లైన బలగం సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలోని క్లైమాక్స్ పాటను లో భావోద్వేగ భరి తమైన పాటను ఆలపించి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. ఈ పాటతో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. కొన్నాళ్లుగా మొగిలయ్య కిడ్నీ సంబంధిత వ్యాధితో పాటు హార్ట్ ప్రాబ్లంతో బాధప డుతున్నారు. ఆయనకు తెలంగాణ ప్రభుత్వం చికిత్స అందిం చింది. హైదరాబాద్ తరలించి మెరుగైన వైద్య సదుపాయాలను కల్పించారు. ఆ తర్వాత బలగం డైరెక్టర్ వేణుతోపాటు,మెగాస్టార్ చిరంజీవి సైతం ఆయనకు ఆర్థిక సాయం చేశారు.

# రాహుల్‌గాంధీపై కేసుకు నమోదు చేయనున్న బీజేపీ

(మొదటి పేజీ తరువాయి)

నెట్టేస్తే, ఇద్దరు బీజేపీ ఎంపీలు గాయపడ్డారు. ప్రస్తుతం ప్రతాప్ సారంగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. అంబేద్కర్ అంశంపై ఇవాళ పార్లమెంట్ ఆవరణలో ఇరు వర్గాలు నిరసన చేపట్టాయి. ఆ సమయంలో ఈ ఘటన జరిగింది. **రాహుల్ గాంధీ తోసేస్తే.. గాయపడ్డ బీజేపీ ఎంపీలు**పార్లమెంట్‌లో గందరగోళం నెలకొన్నది. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ.. గురువారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు నిరసన చేపట్టారు. అయితే కాంగ్రెస్ పార్టీని వ్యతిరేకిస్తూ.. బీజేపీ ఎంపీలు ఆందోళన చేపట్టారు. పార్లమెంట్‌లోని మకర ద్వారం వద్ద .. ఇండియా కూటమి, బీజేపీ ఎంపీలు ఎదురుపడ్డారు. దీంతో అక్కడ తోపులాట జరిగింది. ఆ ఘర్షణలో బీజేపీ ఎంపీలు ప్రతాప్ సారంగి, ముకేశ్ రాజ్‌పుత్ గాయపడ్డారు.

# మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు

**హైదరాబాద్,డిసెంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించి కీలక ప్రకటన వెలువడింది. 2025, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలను నిర్వహించనున్నట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరగనున్నాయి. ఇక ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నారు. **పది పరీక్షల టైం టేబుల్ ఇదే..**మార్చి 21(శుక్రవారం) ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22(శనివారం) సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24(సోమవారం) థర్డ్ లాంగ్వేజ్(ఇంగ్లీష్), మార్చి 26(బుధవారం) గణితం, మార్చి 28(శుక్రవారం) సైన్స్(ఫిజికల్ సైన్స్), మార్చి 29(శనివారం) సైన్స్(బయోలాజికల్ సైన్స్), ఏప్రిల్ 2(బుధవారం) సోషల్ స్టడీస్, ఏప్రిల్ 3(గురువారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -1, ఏప్రిల్ 4(శుక్రవారం) ఓఎస్ఎస్సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్ -2

# క్యాబినెట్ నుంచి అమిత్ షాను తొలగించాలి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొన్నం మాట్లాడుతూ కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై అట్రాసిటీ కేసు బుక్ చేయాలని అన్నారు. అంబేద్కర్‌పై బీజేపీ స్టాండ్ ఎంటో అమిత్ షా బయట పెట్టారని చెప్పారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. అమిత్ షా వ్యాఖ్యలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పందించాలన్నారు. స్వాతంత్య ఉద్యమంలో బీజేపీ పాత్రనే లేదని స్పష్టం చేశారు. స్వాతంత్య పోరాటం చేస్తుంటే బీజేపీ నేతలు బ్రిటిష్ వారికి తాబేదార్లుగా పని చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు.అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నానని అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలు దేశ ప్రజల గుండెలను గాయపరిచిందని చెప్పారు.



# ఔటర్ రింగ్‌రోడ్డు టెండర్లపై సిట్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు చేసిన ఆరోపణలకు అనుగుణంగా ఓఆర్ఆర్ టెండర్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు కోరిక మేరకు విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి జైకా నుంచి నిధులు తెచ్చి ఓఆర్ఆర్ నిర్మించారు. దాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పన్నంగా టెండర్‌కు అప్పగించిందని ధ్వజమెత్తారు. ఎయిర్‌పోర్టు, ఓఆర్ఆర్, ఐటీ కంపెనీలను తీసుకొచ్చి హైదరాబాద్‌ను విశ్వనగరంగా చేసింది కాంగ్రెస్ అన్నారు. క్రెడిట్ అంతా కాంగ్రెస్‌కే దక్కుతుందని తెలిపారు. అంతేకాకుండా ప్రజల అవసరాలు తీర్చాలని కృష్ణ, గోదావరి నీళ్లు తేవడానికి పీజేఆర్ ఉద్యమాలు చేశారని గుర్తుచేశారు. హైదరాబాద్‌కు మెట్రో రైలు తీసుకొచ్చింది కూడా కాంగ్రెస్సే అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారడానికి కాంగ్రెస్ కారణమని వివరించారు. వేల కోట్ల ఓఆర్ఆర్ ఆస్తిని అప్పన్నంగా అమ్ముకున్నారని బీఆర్ఎస్‌పై రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రజలు ఓడించబోతున్నారని తెలిసి.. అమ్మేసుకున్నారని ఆరోపించారు. దేశం విడిచిపెట్టి పోవాలనే ఉద్దేశంతోనే ఓఆర్ఆర్ ఆస్తులను గత ప్రభుత్వాధినేతలు అమ్మేసుకున్నారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. హరీశ్‌రావు విచారణ కోరారు.. ఆయన కోరిక మేరకు సిట్ విచారణకు ఆదేశిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. విధివిధానాలు కేబినెట్‌లో చర్చించి విచారణ చేయిస్తామన్నారు. ఆర్ఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి సిట్ విచారణకు ఆదేశించడంపై హరీశ్‌రావు స్పందించారు. ఓఆర్ఆర్ టెండర్‌పై తాను విచారణ కోరలేదన్నారు. అయినా కూడా విచారణను స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ముందు టెండర్ రద్దు చేసి విచారణకు ఆదేశించాలని కోరారు.

# బిఆర్ఎస్ అప్పులకు వడ్డీలు కట్టలేక చస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆదాయం నుండి వచ్చింది కట్టామని డిప్యూటీ సీఎం తెలిపారు. దుబారా ఎవరు ఖర్చు చేయలేదు.. 1 లక్ష 18 వేల 364 కోట్లు అప్పులకు చెల్లించాం.. తెచ్చిన అప్పుల కంటే? కట్టిన చెల్లింపులే ఎక్కువ అని అన్నారు. రూ. 40 వేల కోట్లు పెండింగ్ బిల్లులు పెడితే.. రూ. 12 వేల కోట్ల బిల్లులు క్లియర్ చేశామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. పదేళ్ల భోజనం సప్లై చేసే కాంట్రాక్టర్లకు కూడా బిల్లులు ఇవ్వలేదు.. దీంతో పిల్లలకి ముక్కిపోయిన బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు. బిడ్డల భవిష్యత్తు రాష్ట్ర భవిష్యత్తు అని భావించే తాము.. మెస్ ఛార్జీలను పెంచామని, కాస్మొటిక్ చార్జీలు పెంచామని తెలిపారు. ఇది తమ కమిట్‌మెంట్ అని భట్టి విక్రమార్క అన్నారు. ఆర్బీఐ రిపోర్ట్ అంటూ హరీష్ చెప్తున్నారు.. 2024లో 3లక్షల 88 వేల కోట్లు హరీష్ పెట్టిన బడ్జెట్ వివరాలే ఆర్బీఐ పేరుతో చెప్తున్నారన్నారు. బడ్జెట్‌లో పెట్టిన అంశాలే ఆర్బీఐ చెప్తుంది.. ఆర్బీఐ కొత్తగా అడిట్ చేయదని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర బ్జడెట్ వివరాలతోనే ఆర్బీఐ వివరాలు చెప్తుంది.. హరీష్ రావు చెప్తున్న వివరాలు..ఆయన పెట్టిన బడ్జెట్ పత్రాల లోనివేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అయితే భట్టి ఆరోపణలపై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తొలి సంవత్సరమే రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసిందని భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సవాల్ విసిరారు. 'భూములు కుదువపెట్టి అప్పులు తీసుకునేందుకు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. రూ. 75 కోట్లకు ఎకరం చొప్పున టీజీఐఐసీ భూములు అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. భారాస ప్రభుత్వం కూడా మెస్ ఛార్జీలు పెంచింది. వ్యవసాయ యంత్ర పరికరాలకు రాయితీ నిధులు ఇచ్చాం. ఈ ప్రభుత్వం తొలి ఏడాదే రూ. 1.25 లక్షల కోట్ల అప్పు చేసింది. ఈ లెక్కన అప్పులు చేస్తే ఐదేళ్లలోనే గత ప్రభుత్వ అప్పును మించిపోతారు. మేం పదేళ్లలో రూ. 7లక్షల కోట్లు అప్పు చేస్తే.. వీళ్ల అప్పు ఐదేళ్లలోనే రూ. 7 లక్షల కోట్లు దాటిపోతుంది. రెవెన్యూ రాబడి, రెవెన్యూ వ్యయం పరంగా చూస్తే.. మేం కూడా మిగులు బ్జడెట్ రాష్ట్రాన్నే అప్పగించాం. రూ. 2.93 లక్షల కోట్ల బ్జడెట్‌తో రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పగించాం. రాష్ట్ర సొంత ఆదాయం రూ. 35 వేల కోట్ల నుంచి రూ. 1.50 లక్షల కోట్లకు పెంచాం. కరోనా వల్ల, కేంద్ర ప్రభుత్వ వైఖరి కారణంగా రాష్ట్రానికి ఆదాయం తగ్గింది. ఆదాయం తగ్గడం వల్ల రాష్ట్రంపై కొంత అప్పుల భారం పడిందని హరీశ్‌రావు వివరించారు.

# బ్రాహ్మణ వెల్లంల భూసేకరణకు రూ.37 కోట్లు

- క్రమపద్ధతిలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ వెల్లడి
- హరీష్ తీరుపై మండిపడ్డ కోమటిరెడ్డి



**హైదరాబాద్,డిసెంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):** బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు భూసేకరణకు రూ. 37 కోట్లు విడుదల చేశామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వారంలో మరో రూ. 22 కోట్లు విడుదల చేస్తామన్నారు. శాసనసభలో మాట్లాడుతూ..అన్ని ప్రాజెక్టులను పద్ధతి ప్రకారం పూర్తి చేస్తున్నట్లు ఉత్తమ్ చెప్పారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. రెండేళ్లలో దీన్ని పూర్తి చేస్తామని తెలిపారు. కాస్ట్ బెనిఫిట్ రేషియో చూసుకుని సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని చెప్పారు. స్టేషన్ ఘన్‌పూర్ కాల్వకు రూ. 120 కోట్లు మంజూరు చేశామని.. త్వరలో టెండర్లు పిలుస్తామని ఉత్తమ్ పేర్కొన్నారు. మరోవైపు భారాస సభ్యులు సభాహక్కుల ఉల్లంఘన నోటీసు ఇచ్చారు. సభ ఆమోదం పొందని భూ భారతి బిల్లును చట్టంగా ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. సభ్యుల హక్కులకు భంగం కలిగించేలా వ్యవహరించారంటూ నోటీసులు ఇచ్చారు. శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని సభాపతిని కోరారు. ఈ క్రమంలో శాసనసభలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి , భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మధ్య వాడీవేడి సంభాషణ జరిగింది. తొలుత మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో నీటి సమస్యపై చెప్పారు. ఓ వైపు ఫ్లోరైడ్, మరోవైపు మూసీ మురుగునీటితో ప్రజలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 70శాతం పూర్తిచేసిన ప్రాజెక్టును భారాస ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు. పదేళ్లలో రూ. 7లక్షల కోట్ల అప్పు చేసినా దీన్ని పూర్తిచేయలేదన్నారు. తమ ప్రభుత్వం గంధమల్ల రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తుందని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 40లక్షల మంది జీవితాలను కాపాడాలని జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్‌ను కోమటిరెడ్డి కోరారు. సీఎం, మంత్రులు అందరూ తమ జిల్లాకు అండగా నిలబడాలన్నారు. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు మాట్లాడుతూ సభలో ఒక మంత్రి లేచి మరో మంత్రిని ప్రశ్నించే పరిస్థితి ఉండకూడదన్నారు. ఇలా ప్రశ్నలు అడిగేందుకు అవకాశమిస్తే ప్రశ్నోత్తరాలకు అర్థమే మారిపోతుందని.. లేని సంస్కృతిని తీసుకురావద్దని స్పీకర్‌ను కోరారు. 'ఉమ్మడి రాష్ట్రాన్ని ఎక్కువకాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ. మా ప్రభుత్వ హయాంలో ఎస్సారెస్పీ స్టేజ్-2 పనులు పూర్తిచేసి కాళేశ్వరం జలాలను ఉమ్మడి నల్గొండ జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి, కోదాడ ప్రజలకు అందించాం. దీనిపై చర్చ పెట్టండి.. ఎవరేం చేశారో చర్చిద్దాం. మంత్రులు లేచి రాజకీయ ప్రసంగాలు చేస్తే మేం కలగజేసుకోవాల్సి ఉంటుంది. గతంలో కోమటిరెడ్డి మంత్రిగా ఉన్నారు. ఆయన హయాంలోనే మూసీ ఈవిధంగా తయారైంది' అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ ఘాటుగా స్పందించారు. హరీశ్‌రావు భారాసకు డిప్యూటీ లీడరా ఎమ్మెల్యేనా?ఏ హోదాతో మాట్లాడుతున్నారు? ఆయనకు ప్రశ్నించే హక్కు లేదు. ప్రతిపక్ష నేత ఏడాదిగా సభకు రాకపోవడం.. తెలంగాణ ప్రజలను అవమానపరచడమే. నల్గొండ ప్రజల కడుపులో ఆవేదన ఎలా ఉంటుందో చెప్పాను. డబ్బున్న వాళ్లు హైదరాబాద్ వచ్చారు. లేని వాళ్లు అక్కడ ఇబ్బందులు పడుతున్నారు. భారాస నేతలకు కనికరం లేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం 70 శాతం పూర్తిచేశాం. నీటిపారుదలశాఖ మంత్రిగా ఉన్న సమయంలో హరీశ్‌రావు ఒక్కసారీ సొరంగం వద్దకు రాలేదు. ఆయనకు నల్గొండ గురించి, నా గురించి మాట్లాడే హక్కు లేదు' అని అన్నారు.

# మాజీ సిఎస్ సోమేశ్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్

- పిలిచిన వెంటనే రాకపోవడంపై ఛైర్మన్ ఆగ్రహం
- కాళేశ్వరంపై సోమేశ్, స్మితలకు ప్రశ్నల వర్షం
- ఆనాటి విషయాలు జ్ఞాపకం లేదంటూ దాటవేత



**హైదరాబాద్,డిసెంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):**మాజీ సీఎస్ సోమేష్ కుమార్‌పై కాళేశ్వరం కమిషన్ సీరియస్ అయ్యింది. పిలిచిన వెంటనే విచారణ హాల్లోకి రాకపోవడంపై కమిషన్ ఛైర్మన్ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. తరువాత బ్యారేజ్‌లకు సంబంధించి అనుమతుల విషయంలో ప్రశ్నలు సంధించారు. కాళేశ్వరం కమిషన్ విచారణ రెండో రోజు కొనసాగింది. గురువారం రిటైర్డ్ ఐఏఎస్, మాజీ సీఎస్ సోమేష్ కుమార్, గత సీఎంవోలో కీలకంగా పనిచేసిన స్మిత సబర్వాల్ కమిషన్ ముందు విచారణకు వచ్చారు. ఓపెన్ కోర్టులో సోమేష్ కుమార్, స్మిత సబర్వాల్‌ను కమిషన్ ఛైర్మన్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ఈ ప్రాజెక్ట్‌తో సంబంధం ఉన్న అధికారులు అందరికీ కూడా నోటీసులు ఇచ్చి అఫిడవిట్ తీసుకున్న కమిషన్ ఛైర్మన్.... ఇప్పుడు వారిని క్రాస్ ఎగ్జామిన్ చేసారు. అయితే మూడు బ్యారేజీల విషయంలో సీఎస్, ఇరిగేషన్ సెక్రెటరీగా ఉన్నప్పుడు ఏమైనా డీల్ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. ఇరిగేషన్ సెక్రెటరీగా కొద్ది కాలమే ఉన్నానని.. చీఫ్ సెక్రటరీగా ఉన్నప్పుడు కేబినెట్ నిర్ణయాల మేరకు ముందుకు వెళ్లానని సోమేష్ కుమార్ చెప్పారు. సీఎస్‌గా ఉండి ఏ నిర్ణయమైనా కేబినెట్ అనుమతి ప్రకారమే తీసుకుంటాను అనడం కరెక్టా అని.. నిబంధనలకు వ్యతిరేకంగా మూడు బ్యారేజీల నిర్మాణాలు జరిగినట్లు ఏమైనా నోట్స్ గుర్తించారా అని కమిషన్ ప్రశ్నించింది. అయితే కమిషన్ అడిగేటువంటి ప్రశ్నలకు మాజీ సీఎస్ సూటిగా సమాధానం చెప్పలేదు. సీఎస్‌గా ఉన్నప్పుడు మూడు బ్యారేజీల విషయంలో ఏదైనా తప్పు జరిగినట్లు గుర్తించారా అని కమిషన్ చీఫ్ అడగా.. కమిషన్ అడిగిన ప్రశ్నలకు గుర్తుకులేదు, మర్చిపోయాను, చాలా సంవత్సరాలు అయింది అని సోమేశ్ కుమార్ సమాధానం చెప్పారు. అంతకుముందు ఐఏఎస్ అధికారిని స్మితను కమిషన్ బహిరంగంగా విచారించింది. మేడిగడ్డ, సుందిళ్ళ, అన్నారం బ్యారేజ్‌లో నిర్మాణం, అనుమతులపై స్మితాను ఘోష్ ప్రశ్నించారు. కేబినెట్ అనుమతి లేకుండానే జీఓలు వచ్చాయా అని స్మితను ప్రశ్నించగా.. తనకు తెలియదని స్మితా సబర్వాల్ సమాధానం ఇచ్చారు. ఆనాడు సీఎంవోల పనిచేసినప్పటికీ తన పాత్ర లిమిటెడ్‌నే అని చెప్పుకొచ్చారు. ఆనాడు నిర్మాణ సమయంలో తప్పిదాలు జరిగితే అందుకు సంబంధించిన సమాచారాన్ని సీఎంకు ఇవ్వడమే తన పని అని తెలిపారు. ఎక్కడైతే ప్రాజెక్టులు, బ్యారేజ్‌ల నిర్మాణం జరిగిందో ఆయా జిల్లాలకు కలెక్టర్లతో కోఆర్డినేట్ చేసుకోవడం, సమాచారం సేకరించడం.. సీఎంవో నుంచి సమాచారాన్ని కలెక్టర్లకు చేరవేయడం మాత్రమే తన విధి అని తెలిపారు. తన రోల్ చాలా లిమిటెడ్ మాత్ర అనే సమాధానాన్ని కమిషన్‌కు స్మిత సబర్వాల్ చెప్పారు. రెండు రోజుల పాటు కమిషన్ విచారణ పూర్తి అయ్యింది. శుక్రవారం మరికొంత మంది అధికారులను విచారించనున్నారు. అనంతరం ఈ ప్రాజెక్టు విషయంలో కీలకంగా వ్యవహరించిన ఆనాటి ప్రభుత్వంలోని కీలకమైన వ్యక్తులకు కమిషన్ నోటీసులు ఇచ్చి.. విచారణకు పిలిచే అకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# నటుడు మోహన్‌బాబుకు షాక్

- ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరణ

**హైదరాబాద్,డిసెంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):** సినీ నటుడు మోహన్ బాబుకు హైకోర్టులో షాక్ తగిలింది. ముందస్తు బెయిల్ కోసం ఆయన తరపు న్యాయవాదులు వేసిన పిటిషన్‌పై హైకోర్టు ఎలాంటి మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేదు. కనీసం మోహన్‌బాబును సోమవారం వరకు అరెస్ట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని ఆయన తరపున న్యాయవాది కోర్టును కోరగా న్యాయమూర్తి అంగీకరించలేదు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించారు. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ సందర్భంగా వాడివేడి వాదనలు జరిగాయి. హత్యాయత్నం కేసు పెట్టడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తిని మోహన్ బాబు కలిశారని ప్రతివాది తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. చాలా ప్రభావవంతమైన వ్యక్తి కావడంతో సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని మోహన్‌బాబుకు ముందస్తు బెయిల్ మంజూరు చేయవద్దని కోర్టును ప్రతివాది తరపు లాయర్ కోరారు. అరెస్ట్ భయంతో మోహన్‌బాబు దుబాయి పారిపోయారని కోర్టుకు చెప్పగా.. మోహన్‌బాబు తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది రవి చందర్ తన క్లయింట్ దుబాయి పారిపోలేదని తెలిపారు. మోహన్‌బాబు తరపు న్యాయవాది



వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ మోహన్‌బాబు ఇక్కడే ఉన్నారనే విషయాన్ని అఫిడవిట్ రూపంలో తెలియజేయాలని ఆదేశించారు. దీనిపై మోహన్‌బాబు తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సోమవారం వరకు తన ÷-లకెయింట్‌ను అరెస్ట్ చేయకుండా ఉపశమనం కల్పించాలని కోరారు. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరించిన న్యాయస్థానం, అఫిడవిట్ దాఖలు చేసిన తర్వాత ముందస్తు బెయిల్‌పై తీర్పు వెల్లడిస్తామని పేర్కొంది. సోమవారంలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

# మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో భాష్పవాయువు ప్రయోగం

- మాక్ డ్రిల్లో భాగంగా వజ్ర వాహనంతో టియర్ స్మోక్ గ్యాస్ గ్రీనేడ్ ప్రయోగించిన సాయుధ పోలీస్ అధికారులు



**మహబూబాబాద్ జిల్లా, డిసెంబర్19 (పిసిడబ్ల్యూ న్యూస్):** అవాంఛనియ సంఘటనలు, గొడవలు, ప్రజలను ఇబ్బంది పెట్టేలా ధర్నాలు చేసినపుడు శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ వారు ఎలాంటి విధులు నిర్వహించాలి వారిని ఎలా అదుపులో పెట్టాలి, గుంపును ఎలా చేదారగొట్టాలి అని అంశం పై మాక్ డ్రిల్, మాబ్ ఆపరేషన్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుంది.ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు సాయుధ అధికారులచె మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో కొత్త పారెడ్ గ్రౌండ్ లొ వజ్రా వాహనం తో టియర్ స్మోక్ గ్యాస్ ను ప్రయోగించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.మహబూబాబాద్ జిల్లా చాలా శాంతియుతమైన జిల్లా. మన జిల్లా లొ అందరూ ప్రజలు కలిసి మెలసి జీవిస్తారు అని అన్నారు.శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా ఇలాంటి డ్రిల్స్ నిర్వహించడం జరుగుతుంది అని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ డిఏస్పీలు శ్రీనివాస్,విజయ్ ప్రతాప్,ఆర్.ఐలు అనిల్, సోములు, ఎస్. బి సీఐ చంద్రమౌళి, టాస్క్ ఫోర్స్ సీఐ హతిరం, ఎస్. ఐ తహర్ బాబా బెల్ అఫ్ అర్మ్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం

- రాజ్యాంగ కర్తను అవమానించడం 1989 అట్రాసిటీ చట్టం ప్రకారం నేరమే ఔతుంది: దళిత రత్న మద్దెల గిరి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,డిసెంబర్ 19,(పిసిడబ్ల్యూ న్యూస్):** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం దయార్ గూడ లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో దేశ హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మ దగ్ధం చేశారు,ఈ సందర్భంగా దళిత రత్న భీమ్ గిరి మాట్లాడుతు కేంద్ర మంత్రి అమిత్ షా అంబేద్కర్ పేరును అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్, అంబేద్కర్ అంబేద్కర్ అని పొగడడం ప్యాషన్ అయిందని అంబేద్కర్ పేరుకు బదులు హిందు దెవుళ్ళను స్మరిస్తే స్వర్గానికి పొతారని పార్లమెంట్ రాజ్యసభలో అంబేద్కర్ పేరును అవమానిస్తు మాట్లాడడం మొత్తం భారత జాతిని అవమానించడమే ఔతుంది అని అన్నారు,అమిత్ షా మాట్లాడిన తిరును వ్యతిరేకిస్తు కూకట్ పల్లి దయర్ గూడా లోని అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో దేశ హెూంశాఖ మంత్రి అమిత్ షా దిష్టి బొమ్మను దహనం చేశామని తెలిపారు, మా దేవుడు బాబా సాహెబ్ డాక్టర్,, బి, ఆర్,అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారానే ఆ అయోధ్య రాముడికి మోక్షం దొరికింది, నీవు ఎలా పరిపాలన చేయాలన్నది భారత రాజ్యాంగం మాత్రమే అన్న సంగతి మరిచావ అమిత్ షా అని అన్నారు, నిన్ను గతంలో గుజరాత్ ప్రభుత్వం రాష్ట్ర బహిష్కరణ చేసిన సంఘటన అప్పుడే మరిచావా షా అది కూడ హెూం మంత్రిగా ఉన్నపుడే రాజ్యాంగ సృష్టి కర్తను పార్లమెంట్ లో రాజ్యసభ చైర్మన్ ఎదుట అవమానించినందుకు వెంటనే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బేగారి నర్సింహా, పసుల రాములు, రాజేష్ పాశ్వాన్, బయిర్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

- అరెస్టులతో మాలల ఉద్యమాన్ని ఆపలేరు
- మాల మహానాడు వరంగల్ జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు





**నర్సంపేట, డిసెంబర్ 19,(పీసీడబ్ల్యూ న్యూస్):** మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య పిలుపుమేరకు నేడు మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి కి వెళ్లకుండామాల మహానాడు జిల్లా నాయకులను నర్సంపేట డివిజన్ వ్యాప్తంగా అర్ధ రాత్రి నుండి ముందస్తు అరెస్ట్ చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించడం జరిగింది అసెంబ్లీ ముట్టడిని భగ్నం చేయడానికి మాలలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సాధు నర్సింగరావు తీవ్రంగా ఖండించాడు.ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు 341 ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగ విరుద్ధమని దీన్ని జాతీయ ఎస్సి కమిషన్ సైతం వ్యతిరేకించిందని దీనివల్ల దళితుల ఐక్యత దెబ్బతినె ప్రమాదముందని నిజంగా దళితులపై చిత్తశుద్ధి ఉంటే పెరిగిన జనాభా దామాష ప్రకారం 15% నుండి 20%పెంచి దళితుల అభివృద్ధికి కృషి చేయాలనీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరడమైనది.అరెస్ట్ ఐన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి కోతి విష్ణు, జిల్లా కార్యదర్శి కూనమళ్ళ కమలాకర్, డివిజన్ అధ్యక్షులు పత్రీ కుమార్, నర్సంపేట మండల అధ్యక్షులు అశోద నర్సింగం, నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి కుమార్, కారు కర్ణాకర్, తదితరులు ఉన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించండి

- రవాణా శాఖ మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య
- సానుకూలంగా స్పందించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**బయ్యారం,డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** బయ్యారం మండలంలో ఏజెన్సీ గ్రామాలకు సంబంధించి బస్సు సౌకర్యం కొరకు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని స్థానిక ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కలిసి ఏజెన్సీ ప్రాంతంలో రూట్ –1 మహబూబాబాద్ నుండి బోడగుట్ట తండ మీదుగా ఉప్పలపాడు, వెంకట్రాంపురం, బయ్యారం, (కొత్త ,పాత) ఇర్సులాపురం, రామగుండాల, జగత్రావుపేట, కంబాలపల్లి, నారాయణపురం, ఇల్లందు. రూట్ – 2 మహబూబాబాద్ నుండి కంబాలపల్లి, గురిమెళ్ళ వినోభానగరం, గౌరారం, బాలాజీ పేట, వెంకట్రాంపురం, బయ్యారం. రూట్ –3 మహబూబాబాద్ నుండి గంధంపల్లి,కోటగడ్డ, కొత్తగూడెం, కొయ్యగూడెం, కంబాలపల్లి, కస్తూరినగరం, గంధంపల్లి ఈ గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్న ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించాలని అలాగే నామలపాడు గ్రామంలో ఉన్న ఏకలవ్య పాఠశాలలో వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారనీ వారిని చూసేందుకు వచ్చే తల్లిదండ్రుల రాకపోకలకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ , రాష్ట్రంలో ఉండబడే ప్రతి ఒక ప్రైవేట్ వాహనాలను ప్రభుత్వ రోడ్డు రవాణాకు సంబంధించిన సంబంధించిన వాహనాలను నామలపాడు స్టేజి వద్ద స్టాప్ చేయాలనీ వినతి పత్రం అందజేశారు.ఇల్లందు నియోజకవర్గ ప్రజలు పడుతున్న అవస్థలను తెలుసుకున్న రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ పరిపాలనలో ఏ ఒక్కరు కూడా ఇబ్బందులకు గురి కాకూడదని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ,ఏజెన్సీ ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా, జాప్యం లేకుండా త్వరితిగతిన బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌నీ అవమానపరిచిన అమిత్‌షాపైన కేసు నమోదు చేయాలి

- ఏబీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై భారతదేశ హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేయడాన్ని ఖండిస్తూ కాకతీయ యూనివర్సిటీ గ్రంథాలయం దగ్గర ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అమితాషా చిత్రపటలను దహనం చేయడం జరిగింది భారత రాజ్యాంగ పరిధిలో జరిగిన ఎన్నికలలో గెలిచి రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటా అని చెప్పి ఈరోజు ప్రపంచం మేధావిని అవమానపరచడం సిగ్గుచేటు, భారత రాజ్యాంగం ద్వారా ఎన్నుకోబడ్డ అమిత్ షా భారత దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నమని మంద నరేష్ అన్నారు అంబేద్కర్ గారు భారత రాజ్యాంగము రాయడం వాళ్లే అమితాషా మంత్రి అయ్యాడని మంద నరేష్ అన్నారు అమితాషా పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్ నీ అవమాన పరిచ్చినందుకు బహిరంగాను క్షమాపణలు చెప్పకపోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఎఫ్ కెయు అధ్యక్షులు దూడపాక నరేందర్ నాయకులు అజయ్ రవి కిరణ్ సాయి వెంకటేష్ చంటి శివ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంచరామాల బస్సు యాత్రను ప్రారంభించిన పరకాల డిపో మేనేజర్ రవిచందర్

**పరకాల, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల డిపో నుంచి పరకాల నుండి పంచరామాలకు వెళ్లే సూపర్ లగ్జరీ బస్సును పరకాల డిపో మేనేజర్ రవిచందర్ ప్రారంభించారు. 36 మందితో అమరావతి (అమరేశ్వరాలయం), భీమవరం (సోమేశ్వరాలయం), పాలకొల్లు (క్షీరా రామలింగేశ్వర ఆలయం), ద్రాక్షారామం, భీమేశ్వర ఆలయం, సామర్లకోట (కుమార రామలింగేశ్వర ఆలయం) ఆలయాల సందర్శనకు బయలుదేరుతుందని డిపో మేనేజర్ రవిచందర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సూపర్వైజర్ ఆర్కే కుమార్, అసిస్టెంట్ ఇంజనీరు రాజశ్రీ, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు. **యాత్రలకు స్పెషల్ బస్సులు...**పరకాల డిపో నుండి శబరిమల యాత్రకు, పంచ రామాలయాత్రకు, అరుణాచలం తదితర దేవాలయాలకు ప్రత్యేక బస్సులు నడపడం జరుగుతుందని, నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,సంప్రదించవలసిన 9666919190, 7382854406 సంప్రదించాలని కోరారు.



# జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలి

- మాదిగలకు 12% రిజర్వేషన్ అమలు చేయాలి
- మాదిగ హక్కుల పరిరక్షణ సమితి(MHPS) వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ మైస ఉపేందర్ మాదిగ



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 19 (పీసీడబ్ల్యూ న్యూస్):** జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరుతూ.. హనుమకొండ జిల్లాకు విచ్చేసిన ఏక సభ్య కమిషన్‌ను కలిసి మాదిగలకు జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ చేయాలని, అదే విధంగా జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని ఏకసభ్య కమిటీ కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్ కి మాదిగ హక్కుల పరిరక్షణ సమితి(MHPS) వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ వినతి పత్రం అందజేశారు.MHPS రాష్ట్ర కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ లు తదితరులు పాల్గొన్నారు.

# డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- నేటి సాయంత్రం 9959226053 తొర్రూర్ డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి మీ సమస్యలను పరిష్కరించుకోండి

**తొర్రూరు ప్రతినిధి,డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తొర్రూర్ డిపో మేనేజర్ వి. పద్మావతి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు డిపో పరిధిలోని ఆయారూట్లలోని బస్సుల గురించి మరియు బస్టాండ్ లోని మౌలిక సదుపాయాల గురించి ఫోన్ ద్వారా తెలియ జేయగలరు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని డిపో అభివృద్ధికి మీ యొక్క విలువైన సలహాలు సూచనలు ఇచ్చి డిపో అభివృద్ధికి సహకరించగలరని తెలియజేశారు.మీరు చేయవలసిన ఫోన్ నెంబర్9959226053. డిపో మేనేజర్ తోరూర్.

# మధురానగర్‌లో ఆ రట్టు మహోత్సవం





**గంగాధర, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో ఈరోజు శ్రీరామ్ శ్వేత మధుకర్ ఆధ్వర్యంలోఆనందగిరి సుందర శాస్త్ర అయ్యప్ప దేవాలయంలో అరటు మహోత్సవం అంగరంగ వైభవంగా జరిపినారు. అయ్యప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకం చేసి గురు స్వాములు అయ్యప్ప స్వాములు మరియు భక్తులు నాలుగు వీధుల ఊరేగింపు భజన అయ్యప్ప నామ సంకీర్తన చేసినారు ఇట్టి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదం తీసుకొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.



## జగిత్యాల సబ్ జైలులో గుండెపోటుతో రిమాండ్ ఖైదీ మృతి...



**జగిత్యాల,డిసెంబర్19(పీసీడబ్ల్యూన్యూస్):** జగిత్యాల జిల్లా మల్యాల మండలం రామన్నపేట గ్రామానికి చెందిన క్యాతం మల్లేశం ఓ కేసులో జగిత్యాల సబ్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉండగా, ఈరోజు తెల్లవారుజామున గుండెపోటుకు గురయ్యాడు. వెంటనే జైలు సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మల్లేశం మృతి చెందాడు. గతంలో మల్లేశంకు ఓపెన్ హార్ట్ సర్జరీ అయిందని బంధువులు తెలిపారు.

## పరామర్శ



**జగిత్యాల,డిసెంబర్19(పీసీడబ్ల్యూన్యూస్):**జగిత్యాల పట్టణ 34వ వార్డు కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు తండ్రి పిట్ట రాజిరెడ్డి మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. .జగిత్యాల పట్టణ నాయకులు గుమ్ముల అంజయ్య సోదరుడు గుమ్ముల హనుమంతు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ లు జుంబర్తి రాజ్ కుమార్, కప్పల శ్రీకాంత్,డిష్ జగన్, జుంభర్తీ శంకర్,గుమ్ముల శంకర్,గంగం వేణు, నాయకులు తదితరులు ఉన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవిలతను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్..



**జగిత్యాల, డిసెంబర్ 19(పిసిడబ్ల్యూన్యూస్):** జగిత్యాల జిల్లా మెట్పల్లి – పెద్దాపూర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ మాధవిలత ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఎలాంటి అనుమతులు లేకుండా లీవ్ తీసుకున్నందుకు సస్పెండ్ చెసినట్లు ఉత్తర్వుల్లో తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుల కోసం కరీంనగర్ జిల్లా మైనార్టీ కోఆర్డినేటర్గా ఎండి షబ్బీర్



**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ గా ఎండి షబ్బీర్కి ఈరోజు నియామక పత్రం అందించడం జరిగింది, ఎండి షబ్బీర్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ రావుకి, సలహాదారులు ఓరుగంటి ఆనంద్ కి, జిల్లా చైర్మన్ కనుక కుమారస్వామి, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ఎల్లారెడ్డికి, రాష్ట్ర మహిళా నాయకురాలు ఐల ప్రసన్నకి, మాధవికి భార్గవికి, మున్నాకి, అన్ని మండలాల అధ్యక్షులకు, జిల్లా నాయకులకు జిల్లా మండల నాయకులకు పేరుపేరునా కృతజ్ఞతలనీ తెలిపారు.

## మిట్టపల్లి మిత్ర మండలి ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ



**చిట్యాల, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** సినీ గేయ రచయిత, నంది అవార్డు గ్రహిత మిట్టపల్లి సురేందర్ తండ్రి మిట్టపల్లి నర్సయ్య(డీలర్)గారి 10వ వర్ధంతి సందర్భంగా మిట్టపల్లి మిత్ర మండలి ఆధ్వర్యంలో చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు అరటి పండ్లు బెడ్ల పంపిణి చేశారు.ఈ సందర్భంగా మిట్టపల్లి మిత్ర వ్యవస్థపాక అధ్యక్షులు పుల్ల సతీష్ కుమార్ మాట్లాడుతూ డీలర్ నర్సయ్య గారి ఆశయాలను కొనసాగిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డాక్టర్ వివేక్, హెడ్ నర్స్ సూపరిడెంట్ సరోజినీ, విజయకుమారి, మిట్టపల్లి మిత్రమండలి సభ్యులు పుల్ల శైలందర్, మాసు రమేష్, సదయ్య,పాలశంకర్, లద్దునూరి ప్రభు చింటు,ఆసుపత్రి సిబ్బంది సూపర్ వైజర్ కళ్యాణ్,గురుకుంట్ల కిరణ్, ఉప్పుల కిరణ్,చంద్ర శేఖర్,సాద స్వామి,ఆకుల రాజు,బోట్ల రాజయ్య ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూములు తిరిగి ఇచ్చేయాలి

**● శాసనసభలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** హరితహారం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికల కోసం తీసుకున్న దళితుల భూములను తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం శాసనసభ సమావేశాల్లో పాల్గొన్న ఆయన ఈ అంశాన్ని సభలో ప్రస్తావిస్తూ ప్రసంగించారు. గతంలో ప్రభుత్వం దళితులకు ఇచ్చిన అసైన్డ్ భూములను హరితహారం, క్రీడా ప్రాంగణాలు, స్మశాన వాటికల నిర్మాణాల పేరిట తీసుకున్నారని,వాటన్నింటిని దళితులకు తిరిగి ఇచ్చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. ఇచ్చిన భూములను ప్రజా అవసరాల పేరిట తిరిగి తీసుకోవడం వల్ల దళితులకు అన్యాయం జరిగిందని, ఆ భూములను తిరిగి ఇవ్వడం ద్వారా న్యాయం చేయాలని, ఈ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**“”చొక్కారావుపల్లెలో భూసమస్యను పరిష్కరించాలి””** మానకొండూర్ నియోజకవర్గంలోని గన్నేరువరం మండలం చొక్కారావుపల్లిలో కొంతమంది రైతులకు సంబంధించిన పట్టా భూముల విషయంలో ధరణిలో జరిగిన తప్పిదాన్ని సవరించాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. చొక్కారావుపల్లెలో కొంత మంది రైతులు 1958 నుంచి పట్టా భూములు కలిగి ఉన్నారని, సర్వే నెంబర్ లో 163 ఎకరాల పట్టా భూములు కాగా, ధరణిలో 153 ఎకరాలను ప్రొహిబిటెట్ గా చూపించిన విషయాన్ని సభా దృష్టికి తీసుకు వచ్చారు. ధరణిలో దొర్లిన తప్పిదం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారని, అవసరాల నిమిత్తం ఆ భూములను విక్రయించలేకపోతున్నారన్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని గత ప్రభుత్వానికి అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేసినా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ధరణిలో దొర్లిన తప్పిదాలను వెంటనే సవరించి చొక్కారావుపల్లె రైతులకు న్యాయం చేయాలని ఆయన రెవెన్యూశాఖామంత్రిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా తీసుకు వస్తున్న భూమాత ను ధరణి మాదిరి కాకుండా చూడాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి కోరారు.

# యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభలను జయప్రదం చేయండి

**● టిఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్**



**కురవి, డిసెంబర్19(పిసిడబ్ల్యూ న్యూస్):** డిసెంబర్ 28, 29, 30 తేదీలలో నల్లగొండ లో జరిగే తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర 6 వ విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలనీ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ ఉపాధ్యాయులను కోరారు. . కురవి ఉన్నత పాఠశాలలో గోడ పత్రికలను ఆవిష్కరించి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో జరిగే రాష్ట్ర 6వ విద్యా వైజ్ఞానిక మహాసభలలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగ పరిస్థితులు, ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి, విద్యారంగా సమస్యల పరిష్కారానికి, ఉపాధ్యాయుల సమస్యల పై, వివిధ విద్యారంగా అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు. మహాసభల మొదటి రోజు నల్లగొండ పట్టణంలో ఉపాధ్యాయుల మహా ప్రదర్శన ర్యాలీ, బహిరంగ సభ ఉంటుందని, బహిరంగ సభలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుకేందర్ రెడ్డి, రోడ్డు - భవనాల, సినిమాటోగ్రాఫి మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ, పాఠశాల విద్య డైరెక్టర్ ఇ వి నర్సింహారెడ్డి మరియు పార్లమెంట్ సభ్యులు, శాసనసభ సభ్యులు పాల్గొంటారు అన్నారు. ఈ మహాసభలలో సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుపై, 317 లో స్థానికత కోల్పోయిన వారి సమస్యలపై , కేజీబీవీ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేసి మినిమం బేసిక్ పే చెల్లించాలనే, గురుకుల పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలపై, పలు విద్యారంగా సమస్యల పరిష్కారంపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యాచరణ చేస్తామన్నారు. ఈ మహాసభలకు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరై జయప్రదం చేయాలనీ కోరారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు,జిల్లా కార్యదర్శి పి మంజుల, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు పి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు సీహెచ్ ప్రదీప్, ఎన్ లక్ష్మణ్ రావు, పి మాధవి, రవీందర్, యాకమ్మ, రాజు, రవీందర్, రాజేందర్, దైద వెంకటేశ్వర్లు, బొందిలి వెంకన్న, లక్ష్మి, విజయలక్ష్మి, విజయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎం మేడం మా బాధలు గమనించండి

**● తొర్రూర్ నుండి వలిగొండ, చౌటుప్పల్ ద్వారా డిల్ శుక్ నగర్కు బస్సు ప్రారంభించండి**



**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ రీజినల్ లో తొర్రూర్ డిపో కి ఎంతో ప్రాధాన్యత గలదు. తొర్రూర్ నుండి మోత్కూరు ఉప్పల్ రింగ్ రోడ్డు వరకు ప్రతి 20 నిమిషాలకు ఒక బస్సు వెళుతుంది. తొర్రూరు డిపోకు సంబంధించిన బస్సులు మాత్రమే ఈ రూట్ లో ప్రయాణిస్తున్నాయి. తొర్రూర్ నుండి ఖమ్మం, హన్మకొండ మూడు డిపోల బస్సులు ప్రయాణిస్తున్నాయి. ఉదయం 5 గంటలకు హైదరాబాద్ డిపోకు చెందిన బస్సు దిల్ షుక్ నగర్ లో బయలుదేరిన బస్సు చౌటుప్పల్, వలిగొండ,మోత్కూర్ ద్వారా తొర్రూరుకు ఉదయం 10:30 కు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 11 గంటలకు తొర్రూరు లోబయలుదేరి అదే మార్గం గుండా తిరిగి వెళుతుంది. ఒకే బస్సు కావడంతో ప్రయాణికుల రద్దీ పెరిగిపోయి అనేక అవస్థలు ఎదుర్కొంటున్నామని ప్రయాణికులు పేర్కొంటున్నారు. తొర్రూర్ నుండి మోత్కూరు ద్వారా వివిధ రకాల ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లెందుకు బస్సులు లేకపోవడంతో ఆటోలపైనే అధిక చార్జీలు వెచ్చించి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వాపోతున్నారు. తొర్రూర్ డిపో మేనేజర్ ఉదయం 6 లేదా 7 గంటల ప్రాంతంలో తొర్రూర్ నుండి బయలుదేరే విధంగా మోత్కూరు, వలిగొండ, దిల్ షుక్ నగర్ వెళ్లి అదే రూట్ లో తిరిగి వచ్చే విధంగా ఒక బస్సును ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతంలో ప్రయాణించే ప్రయాణికులు వేడుకుంటున్నారు. గతంలో ఉన్న రోడ్డు కన్నా ఇప్పుడు ఫోర్ వే తయారు కావడంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా హ్యాపీగా ప్రయాణం చేసే వీలు కలుగుతుందని ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల కోరిక మేరకు బస్సును ప్రారంభించాలని కోరుతున్నారు. మీరు ప్రారంభించే ఈ బస్సు పది రోజుల వరకు ఇలాంటి స్పందన ఉండకపోవచ్చు అందరికీ తెలిసే విధంగా మా ప్రయత్నం కూడచేస్తాము.

# అంబేద్కర్కు క్షమాపణ చెప్పాలని రాజీవ్ రహదారిపై రాస్తారోకో... అమిత్షా దిష్టి బొమ్మ దహనం



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్: తిమ్మాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ఇటీవలే రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడుతూ అంబేద్కర్, అంబేద్కర్ అంబేద్కర్ అని పొగడడం ప్యాషన్ అయిపొయినదని అంబేద్కర్ పేరుకు బదులు హిందు దెవుళ్ళను స్మరిస్తే స్వర్గానికి పోతారని మాట్లాడి మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానపరిచిన అమిత్ షా తిరును వ్యతిరేకిస్తూ అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై రాస్తారోక తోపాటు దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా పోలీసు సిబ్బంది అడ్డుకున్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ హెూంశాఖ మంత్రి అమిత్ షా గారికి ఈ భూమి మీద కంటే స్వర్గలోక ప్రాప్తి కొరకు ఆ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని నీ కుటిల నీతిని ప్రదర్శించడం రాజ్యాంగాన్ని అవమానం పరచడమే అవుతుంది అని అన్నారు. ఈ రోజు మహనీయుడు రాసిన రాజ్యాంగం ద్వారానే ఆ అయోధ్య రాముడికే మోక్షం ఇచ్చాడు, అంతేకాకుండా నీవు ఎలా పరిపాలన చేయాలన్నది ఏ దేవుడు చెప్పలేదు, రాజ్యాంగం ద్వారానే తెలుసుకున్నావు అనే సంగతి మరిచావ అని, నీకు మోక్షం కావాలంటే చచ్చిపోయి నీ దేవుడు దగ్గరికి వెళ్లిపో నీకు స్వర్గం కనిపిస్తది,అంతేకాని ఇలాంటి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే దేశ బహిష్కరణ తప్పదని హెచ్చరించారు. అంతేకాకుండా నిన్ను గతంలో గుజరాత్ ప్రభుత్వం రాష్ట్ర బహిష్కరణ చేసిన సంగతి మరిచితివ షా అని,అది కూడా హెూం మంత్రిగా ఉన్నపుడే అని మరొకసారి గుర్తు చేస్తూ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించిన నీయొక్క పార్లమెంటరీ సభ్యత్వాన్ని తొలగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు మాతంగి శంకర్, వంతడుపుల సంపత్, కన్నం లక్ష్మణ్,పారునంది జలపతి, అలువాలా సంపత్,తుర్పటి అజయ్,సముద్రాల మల్లేష్,దావు అనిల్,కొమ్ము సంపత్,ఆలువాల అనిల్,కిన్నెర నరేష్,కొయ్యాడ మురళి తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుతంగా రైతు కన్నీటి రిలే దీక్షకు పంట రుణమాఫీపై ఐక్య పోరాటం చేస్తాం

**● మద్దతు తెలిపిన ప్రజా సంఘాలు**



**కురవి : డిసెంబర్19(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీ మేరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికి పూర్తి స్థాయిలో పంట రుణమాఫీ కై ఐక్యంగా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తామని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు పేరం వీరాస్వామి, గిరిజన సామాజిక చైతన్య కమిటీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ నాయక్ అన్నారు. కురవిలో రైతు బేతమళ్ళ సహాదేవ్ రైతులందరికి పంట రుణమాఫీ చేయాలని కోరుతూ చేపట్టిన రైతు కన్నీటి రిలే నిరహార దీక్ష గురువారానికి 5వ రోజుకు చేరింది. ఈ దీక్షకు ఎల్ హెచ్ పి ఎస్, ఎరుకల సంఘం, వికలాంగుల సంఘాలు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.., అన్ని అర్హతలు ఉన్న రైతు సహాదేవ్ తో పాటు రైతురుణమాఫీ కానీ ఎందరో రైతులు రుణమాఫీ జరగక ఇబ్బంది పడుతూ బ్యాంకుల, అధికారుల చుట్టూతిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రూ. 2 లక్షల లోపు రైతులందరికి రుణమాఫీ చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో సుమారు 33 శాతం రైతులకు రుణమాఫీ జరుగలేదన్నారు. ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా మొదటి, రెండవ, మూడవ, నాలుగు వ విడతగా రుణమాఫీ పూర్తి చేశామంటున్నా ప్రభుత్వానికి రైతు దీక్ష కనివిప్పి అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి దళిత రైతు దీక్షతో కనివిప్పు జరిగి రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులందరికి రుణమాఫీ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కిషన్ నాయక్, వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి దారాంషోత బాలు నాయక్, బిజెపి కురవి మండల మాజీ అధ్యక్షులు బద్రి గౌడ్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు బూర్గుల ఉపేందర్ , దళిత సంఘం నాయకులు కిన్నెర మల్లయ్య, తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా ఇన్చార్జి కట్ట పాపయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కుంభం ప్రశాంత్, జిల్లా యూత్ అధ్యక్షులు కోట ఎల్లేష్, మహేష్ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి నిమశెట్టి మహేష్, జిల్లా నాయకులు పేరం బక్కయ్య, మాల జర్నలిస్ట్ సంఘ నాయకులు బేతమళ్ల అశోక్, కొప్పుల శ్రీనివాస్, సిపిఐ గ్రామ కార్యదర్శి తురక రమేష్, ఉద్యమకారుడు బాదావత్ భాస్కర్ పాల్గొన్నారు.

# కేంద్ర హెూం మంత్రి అంబేద్కర్ను పార్లమెంటులో మాట్లాడిన తీరు బాధాకరం: కుశన్న పెల్లి రవి



**వెల్గటూర్, 19(పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం దేశ ప్రజానీకాన్ని రాజ్యాంగాన్ని అనుసరించి విధి విధానాలతో పరిపాలించాల్సిన పాలకులు దేశంలోనే అత్యున్నత పదవిలో కొనసాగుతున్న కేంద్ర హెూం మంత్రి పార్లమెంటులో మాట్లాడిన తీరు చాలా బాధాకరమని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుషన్ల పెల్లి రవి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు.అత్యున్నత స్థానంలో ఉండి రాజ్యాంగ ప్రదాత భారత దేశ దిక్సూచి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ గారిని అవమానించేలా దేశ పార్లమెంటు నిండు సభలో మాట్లాడిన తీరు ఈ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీ.సీ, మైనార్టీ వర్గాలు బాధపడి, బలహీనపడేలా కేంద్ర హెూం మంత్రి మాటలు ఉండడం చాలా బాధాకరం ఇలాంటి మాటలు దేశ పార్లమెంటు రికార్డులనుంచి తొలగించి భావితరాలకు మంచి పాలనను అందించే విధంగా చూస్తూ బడుగు బలహీన వర్గాలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ పక్షాన డిమాండ్ చేశారు .

# ఇందిరా చౌక్‌లో గంగుల కమలాకర్ దిష్టి బొమ్మ దహనం

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎంపీల ఫోరం కన్వీనర్ గా వ్యవహరించిన పొన్నం ప్రభాకర్ గారు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పట్ల చూపించిన తెగువను, ఆంధ్ర యం.పిల చేతిలో పెప్పర్ స్ప్రే దాడికి గురై తెలంగాణ కోసం ప్రాణాలకు తెగించిన పోరాట పటిమను అవహేళన చేస్తూ, హుస్నాబాద్ ప్రజల ఆశీస్సులతో శాసనసభ్యులుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగుపెట్టి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అండ దండలతో అత్యంత ప్రాధాన్యత గల రాష్ట్ర రవాణా %ఽ% బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి మొట్టమొదటిసారి అసెంబ్లీలో అడుగు పెట్టిన వారికి ఏమి తెలుస్తుందని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల అసెంబ్లీ సాక్షిగా బహిరంగ క్షమాపణ చెప్పాలని వైద్యుల అంజన్ కుమార్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. తనను నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట్లో ముంచి తన రాజకీయ, వ్యాపార అవసరాల కోసం పార్టీలు మారిన గంగుల కమలాకర్ ను, టిఆర్ఎస్ నేత కేటీఆర్ తెలంగాణ ఉద్యమ సమయంలో తోక తపాకాయతో పోల్చిన సంగతిని గుర్తు చేస్తున్నాం, నేను రాజీనామా చేస్తే తెలంగాణ వస్తుందా అని రాజీనామా చేయకుండా పదవిని



కాపాడుకున్న గంగుల కమలాకర్ కు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సొంత పార్టీ అధిష్టానాన్ని సైతం ధిక్కరించి నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని హెలికాప్టర్ ను పెల్చేస్తామని ధైర్యంగా చెప్పిన పొన్నం ప్రభాకర్ కి ఎంత తేడా ఉందో కరీంనగర్ జిల్లా ప్రజలు అందరికీ తెలుసని, బిజెపితో రహస్య ఒప్పందంతో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి నియోజకవర్గ ప్రజలను మభ్యపెట్టి గెలుపొందిన గంగుల కమలాకర్ కు దమ్ముంటే తక్షణమే రాజీనామా చేసి ఎన్నికల్లోకి రావాలని, అప్పుడే పొన్నం ప్రభాకర్ కి ఉన్న సత్తా ఏమిటో తెలుస్తుందని సవాల్ విసిరారు.

దిష్టిబొమ్మ దహనం సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి తాజ్, పులి ఆంజనేయులు గౌడ్, కొరివి అరుణ్ కుమార్, బానోతు శ్రావన్ నాయక్, బోనాల శ్రీనివాస్, గడ్డం విలాస్ రెడ్డి, మునిగంటి అనిల్, కామ్రెడ్డి రాంరెడ్డి ,అబ్దుల్ రెహమాన్, మల్యాల సుజిత్ కుమార్, పడిశెట్టి భూమయ్య, అహమ్మద్, అలీ, మల్లికార్జున, రాజేందర్, ఎలగందుల మల్లేశం, నేహాల్, సిరిపురం నాగ ప్రసా,ద్ ఎస్ ఏ మోసిన్, కాశెట్టి శ్రీనివాస్, మహమ్మద్ అజీమ్, కోటగిరి భూమా గౌడ్, వంగల విద్యాసాగర్, ములకల ప్రవీణ్, నాగుల సతీష్, రామిడి రాజిరెడ్డి, పెద్ది గారి తిరుపతి, ఆకుల నరసయ్య, గడప అజయ్, దన్న సింగ్, కంకణాల అనిల్ కుమార్, గుప్తా, వాసిం, గడ్డం శ్రీరామ్, కోడూరి రవీందర్ గౌడ్, హాజీ, రేకొండ సందీప్, కుంభాల రాజకుమార్, గంగుల దిలీప్, మాలోతు మహాలక్ష్మి, మాదాసు శ్రీనివాస్, రూపు రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, పాషా తదితరులు పాల్గొన్నారు.

---

## ఆర్టీసీ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఎమ్మెల్యే కోరం వినతి



**హైదరాబాద్/ఇల్లందు/బయ్యారం, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణా రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ని గురువారం రోజున హైదరాబాద్ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి ఇల్లందు బస్ డిపోకు నూతన బస్సులను కేటాయించాలని, తద్వారా నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు అలాగే మారుమూల గ్రామాలకు సైతం రవాణా,కార్గో వంటి సర్వీసులను మరింత వేగవంతం చేసి,గిరిజనులకు సులభతర రవాణా వ్యవస్థను అందుబాటులోకి తేవాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, బయ్యారం పిఎసిఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్యా ప్రవీణ్ నాయక్, బయ్యారం మండలం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత ప్రభాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

---

# అమిత్‌షా వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము

**• ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్**

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా ప్రతిపక్ష ఎంపీలను పట్టుకొని అంబేద్కర్ అంబేద్కర్ అనే పేరును పదేపదే ప్రస్తావిస్తూ మాట్లాడడం ఒక పేషన్ అయిందని , దానికి బదులు ఏదైనా దేవుణ్ణి స్మరించుకుంటే ఏడు జన్మల వరకు స్వర్గం దొరుకుతుందని ఆనాడాన్ని తీవ్రతి తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు.పార్లమెంటులో 75 సంవత్సరాల రాజ్యాంగం పైనే చర్చ జరుగుతున్నప్పుడు మరి ఆ చర్చలో వందలసార్లైన అంబేద్కర్ పేరు తీయాల్సిన పరిస్థితి వస్తుంది తప్ప గాంధీ, పేరు నెహ్రూ పేరు, సుభాష్ చంద్రబోస్ పేరు సర్దార్ వల్లభాయ్ పటేల్ పేర్లు దేవుని పేరు ప్రస్తావించాల్సిన అవసరం రాదన్నారు. అయితే అంబేద్కర్ కు రాజ్యాంగానికి ఎందుకు ఇంత ప్రాముఖ్యత వచ్చిందంటే 3 వేల సంవత్సరాల భారతదేశ చరిత్ర, ప్రపంచ చరిత్రను అధ్యయనం చేసి, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, న్యాయ శాస్త్రాలపై



ప్రపంచ ప్రఖ్యాతగాంచిన యూనివర్సిటీలలో అధ్యయనం చేసి భారతదేశంలో సామాజిక ఆర్థిక రాజకీయ మార్పుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి దేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించాడు కాబట్టి ఆ రాజ్యాంగమే ఈ భారతదేశాన్ని కాపాడుతుంది కనుక అంబేద్కర్ దేశానికి ఒక ఐకాన్ ఆయన అన్నారు.రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలు కూడా గాంధీ కంటే, నెహ్రూలకంటే అంబేద్కర్ పేరుని ప్రస్తావించాల్సిన చారిత్రాత్మక అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబులు కూడా గమనించాలన్నారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్ గురించి లోతుగా అధ్యయనం చేయాలని ఆయన కోరారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మాట్లాడుతూ ధరణిని అడ్డుపెట్టుకొని గత ప్రభుత్వ పెద్దలు 1,50,000 కోట్లు భూ దందా చేశారని ఆయన తెలిపిన విషయాని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ప్రజా మిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ తరఫున మేము కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడకముందే చెప్పడం జరిగిందన్నారు.దీనిమీద కరీంనగర్ ప్రజలు, కరీంనగర్ మీడియా స్పందించాలని కోరారు. ధరణి కుంభకోణం పై సమగ్ర దర్యాప్తు జరిపించాలని కొరివి వేణుగోపాల్ ప్రభుత్వాన్ని కోరారు.ఈ మీడియా సమావేశంలో బోయిన్పల్లి చంద్రయ్య సిగిరి శ్రీధర్, రవీందర్ యాదవ్, బాపురెడ్డి, చంద్రశేఖర్, గజ్జల రవీందర్ లు పాల్గొన్నారు

---

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ



**వెల్గటూర్,డిసెంబర్19(పిసిడబ్ల్యూన్యూస్):** వెల్గటూర్ మండల కేంద్రంలో సిఎం సహాయ నిది చెక్కుల పంపిణి కార్యక్రమంగురువారంనిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలెందర్రెడ్డి ఆధ్వర్యంలో 56 మంది లబ్దిదారులకు రూ.18లక్షల 18 వేల విలువ గల చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మెరుగు మురళి గౌడ్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా జెనరల్ సెక్రటరీ గంద్ర శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పుదారి రమేష్, బందెల ఉదయ్ గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జి గుమ్ముల వెంకటేష్, AMC డైరెక్టర్లు జూపాక ప్రవీణ్, బిసగోని హరీష్, నల్ల తిరుపతి, మన్నే జితేందర్, శ్రవణ్ రెడ్డి, రేగుంట నర్సయ్య, పాక రవీందర్, గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, రత్నాకర్, సురేష్ పాల్గొన్నారు.

---

# మంత్రి పొన్నం ప్రభాకర్ పై కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యల పట్ల బహిరంగ క్షమాపణ చెప్పాలి

**• తెలంగాణ కంటే ఎమ్మెల్యే పదవిని ఎక్కువ చెప్పుకున్న చరిత్ర కమలాకర్‌ది.. అదే తెలంగాణ కోసం సొంత పార్టీ నేతలను ఎదిరించిన చరిత్ర మా పొన్నం ప్రభాకర్‌ది • తెలంగాణ ఏర్పాటు కోసం పొన్నం ప్రభాకర్ చేసిన పోరాటాన్ని యావత్ తెలంగాణ ప్రజానీకం ప్రశంసించింది • మా పొన్నం ప్రభాకర్ అవినీతి, అక్రమ దందాల డబ్బు సంచులతో ఎమ్మెల్యే అయిన వ్యక్తి కాదు**

**• యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్**

**కరీంనగర్ టౌన్, డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** నిన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని ఉద్దేశించి కరీంనగర్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని జిల్లా యోజన కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేస్తూ నేడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులతో కలిసి కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు.కరీంనగర్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ నేత గంగుల కమలాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని జిల్లా యోజన కాంగ్రెస్ పక్షాన డిమాండ్ చేస్తూ నేడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ యువజన కాంగ్రెస్ కమిటీ సభ్యులతో కలిసి కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో




పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముత్యం శంకర్ మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించకుండా పొన్నం ప్రభాకర్ పై వ్యక్తిగత ఆరోపణలు చేసే హక్కు గంగుల కమలాకర్ కు ఎక్కడిదని ప్రశ్నించారు. నీలాగా పూటకో పార్టీ మారే వ్యక్తి పున్నం ప్రభాకర్ కాదని కష్టకాలంలో కూడా కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను వదలకుండా పార్టీ పునర్వైభవం కోసం పాటుపడిన వ్యక్తిని, పార్టీ మారడం మారాలని తన వద్దకు వస్తే చెప్పుతో కొడతానని బదిలిచ్చిన నికార్సైన రాజకీయ నాయకుడు పొన్నం ప్రభాకర్ అని అన్నారు. పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎంపీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎంపీల ఫోరం కన్వీనర్ గా అత్యున్నత పదవి చేపట్టడం కరీంనగర్ కు గర్వకారణమని, పార్లమెంటు నియోజకవర్గం లోని ఏడు నియోజకవర్గాల్లో ఎక్కడైనా పోటీ చేసే హక్కు పొన్నం ప్రభాకర్ కి ఉందని, అది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని గంగుల కమలాకర్ తెలుసుకోవాలని పేర్కొన్నారు. పొన్నం ప్రభాకర్ పక్క నియోజకవర్గానికి పోయి పోటీ చేశాడని చెబుతున్న గంగుల కమలాకర్, నీకు దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి పక్క నియోజకవర్గంలో పోటీ చేసి గెలవాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమంలో కరీంనగర్ ఎమ్మెల్యే అయి ఉండి నువ్వు ఎక్కడ ఉన్నావని, ఎమ్మెల్యే పదవినీ కాపాడుకోవడానికి ప్రాధేయపడిన చరిత్ర నీదైతే, తెలంగాణ కోసం సొంత పార్టీ నేతలను బెదిరించిన చరిత్ర మా పొన్నం ప్రభాకర్ ది అని, వారు తెలంగాణ కోసం తన ప్రాణాలను పణంగా పెట్టి పార్లమెంటులో కొట్లాడిన తీరును యావత్ తెలంగాణ ప్రజానీకం ప్రశంసించిందని అన్నారు.నీలాగా అవినీతి అక్రమ దందాలతో డబ్బు సంచులతో ఎమ్మెల్యే అయిన వ్యక్తి పొన్నం ప్రభాకర్ కాదని, కొన్ని పార్టీల లోపాయ కారు ఒప్పందంతో స్వల్ప మెజారిటీతో గెలిచిన నీకు పున్నం ప్రభాకర్ ని విమర్శించే అర్హత లేదని, వెంటనే పున్నం ప్రభాకర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల బహిరంగ క్షమాపణ చెప్పకపోతే కరీంనగర్ లో నిన్ను తిరగనివ్వమని జిల్లా యూత్ కాంగ్రెస్ పక్షాన హెచ్చరిస్తున్నామని అన్నారు.ఈ విలేకరుల సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఫహాద్, కరీంనగర్ నియోజకవర్గం అధ్యక్షులు కృప సాగర్, మండల అధ్యక్షులు గట్టు ప్రశాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు జాప శ్రావణ్ రెడ్డి మిర్జా కాశిఫ్ కొడుమెల్ మండల అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ రాజుల జై గాజుల అజయ్ ప్రధాన కార్యదర్శి చెప్పండి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మ్యకల శ్రీకాంత్ యాదవ్ మల్యాల టౌన్ ప్రెసిడెంట్ కటకం వినయ్ యువజన కాంగ్రెస్ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

---

## వరి కొయ్యలు తగలపెట్టడం వల్ల కలిగే నష్టాలురైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారులు

**రామడుగు, డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** రామడుగు మండలంలోని ,లక్ష్మీ పూర్ గ్రామంలోవరి కొయ్యలు/వ్యర్థాల తగలబెట్టడం వల్ల కలిగే నష్టాల గురించి మరియు వాటికి ప్రత్యామ్నాయంగా ప్రొపెల్ వాడకం గురించి క్షేత్ర ప్రదర్శన ద్వారా చొప్పదండి ADA ప్రియదర్శిని,గారు రైతులకు అవగాహన కల్పించారు. యాసంగి వరి పంటకి నారుమళ్లకి కొందరు ప్రధాన పొలం నాట్లకోసం సిద్ధం చేస్తున్న సమయం లో రైతులు వరి పొలంలో గల గడ్డి మరియు వరి కొయ్యలు కాల్చడం ప్రారంభిస్తున్నారు. వరి కొయ్యలు/గడ్డి కాలుస్తున్న తరుణంలో వాతావరణ కాలుష్యమే కాకుండా నేలలో పంటకి మంచి చేయు సూక్ష్మజీవులతగ్గుదలచనిపోవుటకు కారణమవుతు న్నాయని ఇలా చేయడం వల్ల నేల తన సారాన్ని కోల్పోతుందని వివరించారు.వాతావరణ కాలుష్యాన్ని తగ్గిస్తూ, నేల సారాన్ని పెంచేలా రైతులు తమ వరి పొలాల్లోని గడ్డికొయ్యలని కాల్చకుండా పొలాన్ని దున్నే ముందు ప్రోపెల్ 2 కేజీలు ఒక ఎకరా వరి పంట అవశేషాలపై వెదజల్లి దున్నుకోవాలని తద్వారా వ్యర్థాలు వారం నుండి పదిరోజుల వ్యవధిలో కుళ్లినేలకిఎరువుగాసేంద్రియ పదార్థంగా పని చేసి నేలసారాన్ని పెంపొం దించుతుంది అని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారిని త్రివేదిక ,వ్యవసాయ విస్తరణ అధికారి ప్రసన్న కుమార్ రైతులు పాల్గొన్నారు.



---

## గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి కె. రాము ఆకస్మిక తనిఖీ

**వెల్గటూర్,డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల జిల్లా విద్యాధికారి కె రాము ఆకస్మికంగా గుల్లకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించారు. 10వ తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతుల్ని పరిశీలించి ప్రగతిని విశ్లేషించారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు పదవ తరగతి విద్యార్థులు వంద



శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని ఆయన పలు సూచ నలు ఉపాధ్యాయులకు చేశారు. విద్యార్థులకు చక్కగా చదివి 10 జీ.పీ.ఏ సాధించాలని సూచించారు. వీరి వెంట మండల విద్యా ధికారి మరియు ప్రధానోపాధ్యాయులు జి. రామచంద్రం, మరియు సెక్టోరియల్ అధికారి రాజేష్, ఉపాధ్యాయులు మునీందర్, శనిగరపు రవి శ్రీనివాస్, రెడ్డి శ్రీనివాస్, రాజ్యలక్ష్మి ప్రసన్న దీపిక రమేష్ సరస్వతి జ్యోతి, వైద్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# బ్రిటీషర్లను తలదన్నేలా అమిత్ షా.. అంబేద్కర్‌పై వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం

**● అమిత్ షా అగ్రకుల అహంకారపు మాటలపై బిజెపి చర్యలు తీసుకోవాలి ● తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి భర్త రఫ్ చేయాలి ● ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్...**




**కరీంనగర్, డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశాన్ని నిలువు దోపిడీ చేసిన బ్రిటిషర్లను తలదన్నేలా కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయని, నాడు దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలకు సైతం ఎదురొడ్డి పోరాడి, దేశానికి స్వాతంత్రం వచ్చాక దేశ ప్రజలకు స్వేచ్ఛ వాయువులు హక్కులు కల్పించడానికి భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ విమర్శించారు. గురువారం గులాం అహ్మద్ హుస్సేన్ ఒక పత్రిక ప్రకటనలో కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఆర్ఎస్ఎస్ మూల సిద్ధాంతంలో భాగంగానే అమిత్ షా అంబేద్కర్ పై వ్యాఖ్యలు చేశారని పార్లమెంట్ సాక్షిగా దళితులపై ఉన్న కపట ప్రేమ బిజెపి నిజస్వరూపం బయటపడిందని దుయ్యబట్టారు. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ కు అవమానపరచడం సిగ్గుచేటని అభివర్ణించారు. అమిత్ షా అగ్రకుల అహంకార మాటలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి అధిష్టానానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానమంత్రి హెూదాలో ఉన్న నరేంద్ర మోడీ అమిత్ షాను సమర్థించడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించకుంటే దేశంలో దళితులు ముస్లింలు బడుగు బలహీన వర్గాల పరిస్థితి ఎలా ఉంటుందో అమిత్ షా వ్యాఖ్యలను చూస్తే అర్థం చేసుకోవచ్చని అన్నారు. భవిష్యత్తులో బిజెపి ఆర్ఎస్ఎస్ ను దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బిజెపి పార్టీ ని గెలిపించినందుకు ఒకసారి దళితులను మరోసారి ముస్లింలను ఇంకోసారి బడుగు బలహీన వర్గాలను టార్గెట్ చేసి ఆయా కులాల మతాల మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ లబ్ధి పొందడమే బిజెపి ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆరోపించారు. అంబేద్కర్ ఆలోచన విధానంతోనే దేశంలో పౌరులు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారని లేకుంటే అమిత్ షా వంటి అగ్రకుల అహంకారులు చేసే దురాగతాలకు ఈ దేశ పౌరులందరూ బలైపోయే దౌర్భాగ్యపు పరిస్థితి దాపురించేదని చెప్పారు. దేశ స్వాతంత్రోద్యమంలో పోరాటం చేసిన దళిత ముస్లిం నేతలైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి మహానుభావుల చరిత్రను బిజెపి ఆర్ఎస్ఎస్ కనుమరుగు చేసే కుట్రలు చేస్తోందని ఆరోపించారు. భవిష్యత్ తరాలకు చేరనియకుండా బిజెపి, ఆర్ఎస్ఎస్ కేవలం రామనామ జపమే రాజ్యాంగం కంటే పెద్ద ఆయుధమంటూ సరికొత్త ప్రచారానికి తెర లేపడం నిదర్శనమని అన్నారు. దేశంలో దళితులు ముస్లింలు ఐక్యంగా లేకపోవడంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అందుకే బిజెపి ఆర్ఎస్ఎస్ రాజకీయ లబ్ధి పొందుతున్నాయని దీనిపై దళితులు ముస్లింలు ఇప్పటి కైనా ఒక్కటి అవ్వాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## చరవాణితో విద్యార్థుల జీవితాలు గందరగోళం..

**- విజయ్ కుమార్ నారమళ్ళ గురుదక్షిణ అధ్యక్షుడు**



**కరీంనగర్, డిసెంబర్ 19 (పీసీడబ్ల్యూ న్యూస్):** నేటి విద్యార్థులు రేపటి పౌరులు అంటారు, గురు బ్రహ్మ, గురు విష్ణు, గురుదేవో మహేశ్వర, అంటారు, తల్లిదండ్రుల తర్వాత అంతటి స్థానం, మేడం గురువుకి పిల్లల్లో ఉండాలి, నేటి విద్యార్థులు చూస్తా ఉంటే పెద్దల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారు, ఒకప్పుడు విద్యాభివస్థలో గురువులు విద్యతోపాటు, నీతి నిజాయితీ నేర్పించేవారు, అలాగే ఇంటిదగ్గర తల్లిదండ్రులు పెద్దలపట్ల మర్యాదగా ఉండాలని చెప్పేవారు, నేటి విద్యార్థులను చూస్తే చదువు ఉంది కానీ సంస్కారం లేదు, ఇదంతా కూడా చరవాణి కారణంగానే విద్యార్థులు యువత చెడుమార్గంలో ప్రయాణిస్తున్నట్టుగా ఉన్నారు, విద్యార్థుల నాశనానికి తల్లిదండ్రులే ముఖ్యమైన కారణం, చిన్నతనంలోనే వారికి బుద్ధులు నేర్పించి బయటకు పంపాలి, అమర్యాద గా మాట్లాడుతున్న విద్యార్థులను, గురువులు ప్రశ్నిస్తే, వారిపై ఎదురు తిరగడం, తప్పు చేసిన విద్యార్థికి వారి తల్లిదండ్రులు అండగా ఉండడం, ఒకవైపు తల్లిదండ్రులు విద్యార్థులు నేర్పించరు, నేర్పించే గురువుకి మర్యాద ఇవ్వరు, యువత విద్యార్థులు చరవాణిలో సోషల్ మీడియా వీక్షిస్తూ, చెడు ఆలోచనలతో నాశనవుతున్నాను.

## బెజ్జంకి పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్షన్ నిర్వహించిన సిద్దిపేట ఏసీపి మధు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** ఏసీపీమాన కొండూర్ నియోజక వర్గం లోనిబెజ్జంకి పోలీస్ స్టేషన్ ను సిద్దిపేట ఏసీపీ మధు ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్లో సమీక్ష నిర్వహించి రిసెప్షన్, కోర్టు, రికార్డ్స్, కేసుల ఇన్వెస్టిగేషన్, మరియు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, సీసీ కెమెరాలు, పాత నేరస్తులపై నిఘా, అసాంఘిక కార్యకలాపాలు నిరోధించుటకై పెట్రోలింగ్ నిర్వహించుట గురించి సిద్దిపేట ఏసీపీ గారు ఈరోజు సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను, బెజ్జంకి ఎస్సై కృష్ణారెడ్డి, మరియు బెజ్జంకి సిబ్బంది పాల్గొన్నారు

## విధుల్లో చేరిన ఏఎంవిఐలు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ రవాణా శాఖలో గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయగా గురువారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నియమించిన ఆరుగురు ఏ ఎం వి ఐ లు గురువారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం కేంద్రంలో గల రవాణా శాఖ కార్యాలయంలో ఉప రవాణా శాఖ అధికారి పెద్ది పురుషోత్తం ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించే విధంగా పాటుపడాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలనలో రవాణా శాఖ కు ఎంతో ప్రాధాన్యతను కల్పించి అగ్రకామిక నిలిచిన ఘనత ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. రానున్న రోజుల్లో తమ రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్డు సేఫ్టీ తోపాటు పలు పథకాలను వాహనదారులకు ప్రజల వద్దకు తీసుకెళ్లి మరింత అభివృద్ధి చేసే దిశగా పాటుపడతామన్నారు. వాహనదారులు చెల్లించాల్సిన పన్నులను కూడా వసూలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఐ లు శ్రీకాంత్ చక్రవర్తి, రవికుమార్, ఏఎం వి ఐ స్రవంతి, లతోపాటు ఏఎంవిఐ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకులను ముందస్తు అరెస్టు



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** నిన్నటి జాతీయ మాల మహానాడు పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ముట్టడి భాగంగా కరీంనగర్ జిల్లాలోని నాయకులను రాత్రి 12 గంటల నుంచి ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి మహేష్ జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య జై మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గంటల రేణుక జాతీయ మాల మహానాడు కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ బోలుమల్ల సదానందం మాల మహానాడు జిల్లా అధ్యక్షులు బొగ్గుల మల్లేశం జై మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంటల మహేందర్ (బంటీ ) జై మాల మహానాడు టౌన్ ప్రెసిడెంట్ మధ్యలో రాజేందర్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ లను అరెస్టు చేయడం జరిగింది నాయకులు మాట్లాడుతూ దీన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తూ ప్రభుత్వ తీసుకున్నటువంటి ఈ నిర్ణయాన్ని ఖండిస్తున్నాం. ఈ రకంగా మాలలను భయపటిస్తూ బెదిరిస్తూ అరెస్టు చేస్తూ ఉద్యమాన్ని అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇలా అరెస్టు చేసుకుంటూ వెళ్తే ఉద్యమం ఇంకా తీవ్రతరం చేస్తాము. ఏ రాష్ట్ర ప్రభుత్వంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే వర్గీకరణ పట్ల రేవంత్ రెడ్డి అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు. ఏ ముఖ్యమంత్రి అయిన రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలి తప్ప ఏ ఒక్క కులం కోసమో మతం కోసమో పనిచేయకూడదు. గత 30 సంవత్సరాల నుంచి మాల మాదిగల జనాభా నిష్పత్తి మరియు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందారో తెలుసుకోకుండా వర్గీకరణ చేస్తామనడం కేవలం మాదిగనుద్దేశించి చేయడం తప్ప వేరే ఉద్దేశం కాదు ఇప్పటికే యూనివర్సిటీలన్నింటిని కూడా చేస్తూ రిజర్వేషన్లు అన్ని ఎత్తివేస్తున్నారు. ఇందులో భాగంగానే రిజర్వేషన్ల పేరిట మాలను విడదీసి రాజకీయాలకు దూరం చేసే ప్రయత్నం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి మీరు తీసుకుంటున్న ఈ నిర్ణయాన్ని అన్ని వర్గాలు వ్యతిరేకిస్తున్నాయి. ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాన్ని నిలిపివేసి నాకు ఉన్నటువంటి 15% రిజర్వేషను 25% పెంచాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాం. మొన్న జరిగిన ఎన్నికల్లో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ మాదిగలు ఏ పార్టీలో ఉన్న బిజెపికి ఓటు వేయాల్సిందిగా చెప్పారు. ఒకవైపు మందకృష్ణ మాదిగ బిజెపికి సపోర్ట్ చేస్తుంటే రేవంత్ రెడ్డి మాత్రము వర్గీకరణ విషయంలో మాదిగలకు సపోర్ట్ చేస్తున్నారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కాంగ్రెస్ పార్టీనా బిజెపి పార్టీనా అర్థంకాని పరిస్థితి ఈ విషయం కాంగ్రెస్ పార్టీ వాళ్ళే తెలుసుకోవాలి. ఇప్పటికైనా వర్గీకరణ విషయాన్ని విరమించుకోవాలని కోరారు

## పంచాయతీ ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌ను ఓడించండి

- **ప్రజాశాంతి పార్టీతో గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు**
- **వంద రోజుల్లో గ్రామ అభివృద్ధి**
- **ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో అభివృద్ధి శూన్యం**
- **ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం రాష్ట్రవ్యాప్త క్యాంపెయిన్లు**
- **విలేకరుల సమావేశంలో డాక్టర్ కేఏ పాల్**



**ఖమ్మం, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలను ఓడించాలని, ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచిన సర్పంచ్ లకు భారీగా నిధులు కేటాయిస్తూ వంద రోజుల్లో ఆ గ్రామాలను సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ కె ఏ పాల్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. , ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక బిజెపి, కాంగ్రెస్ పార్టీలు దేశ ప్రజలను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ప్రజలపై చిత్తశుద్ధి లేని కాంగ్రెస్, బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను వచ్చే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిగులు బడ్జెట్ గా ఉన్నా రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాశాంతి పార్టీ ద్వారా గెలిచే గ్రామ సర్పంచ్ కి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో సమగ్ర అభివృద్ధి చేసి చూపిస్తామని అందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రజాశాంతి పార్టీ బలోపేతం కోసం క్యాంప్యాన్లను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. విదేశాల నుంచి డబ్బును సేకరించి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, తాగునీరు విద్యా ,వైద్యం, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే గ్రామ సర్పంచ్ అభ్యర్థులు ప్రజాశాంతి పార్టీని ఆదరించి పెద్ద ఎత్తున చేరికలు చేపట్టాలని డాక్టర్ కె ఏ పాల్ పిలుపునిచ్చారు.

## హెూంమంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలి

**● రాజ్యసభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు సిగ్గుచేటు: జాంబవ వారసులం**

**ఖమ్మం, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే బర్తరఫ్ చేయాలని జాంబవవారసులం సభ్యులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు."జాంబవవారసులం" సభ్యుల ఆధ్వర్యంలో ఖమ్మం జడ్పీ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చేసిన చట్టం, హక్కుల ద్వారా రాజకీయాల్లోకి ఆపై అధికారంలోకి వచ్చి మంత్రి పదవులు అనుభవిస్తూ అంబేద్కర్ నే చులకన చేసి మాట్లాడుతూ... తల్లి పాలు తాగి రొమ్ము గుద్దుతున్నారని దుయ్యబట్టారు. ఈ వ్యాఖ్యలతో మోడీ దళితుల పట్ల చిత్తశుద్ధితో ఉన్నామని కపట నాటకాలు ఆడుతూనే తన సహచర మంత్రులతో మనువాద వ్యక్తులతో విష ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగం పట్ల, దళితుల పట్ల బీజేపీ పార్టీకి, ఆ పార్టీ నేతలకు ఉన్న చిత్తశుద్ధి స్పష్టమవుతుందని విమర్శించారు. ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను అవపోషన పట్టి భారత రాజ్యాంగాన్ని రచించి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెలుగొందడానికి అంబేద్కర్ కారకుడయ్యాడని కొనియాడారు. ప్రపంచ దేశాలు విశ్వజ్ఞానిగా అంబేద్కర్ ను కొనియాడుతున్నారని తెలిపారు. అటువంటి అంబేద్కర్ పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ ప్రధాని నరేంద్ర మోడీ యావత్ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా హెూం మంత్రి పదవి నుంచి అమిత్ షాను తొలగించాలని అన్నారు. లేనియెడల దశలవారిగా ఆందోళనలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మరికంటి కన్నారావు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి బుర్రా ఉపేంద్ర సాహు, దళిత బహుజన నాయకుడు జక్కుల రాజేష్, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపల అంబెద్కర్, కేదాస్ కృష్ణ, నెమలి కిషోర్, మాతంగి అనిల్, వూటుకూరి నాగేశ్వరరావు, వరకాల నాగరాజు, తోళ్ల శ్రీను, కంభంపాటి రాజారత్నం, మహిళా సంఘం నాయకురాలు మామిడాల ఝాన్సీ, కాంపాటి ప్రభుదాస్, పల్లెపొంగు విజయ్, పరిమల రాము, మట్టే నగేష్, నేలమర్రి రామారావు, తప్పెట్ల భాస్కర్, కోట జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## అమిత్ షా మాటలకు నిరసన తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**హైదరాబాద్ అసెంబ్లీ, డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** గురువారం పార్లమెంటులో అంబేద్కర్ నుఉద్దేశించి అమిత్ షా మాట్లాడిన మాటలకు నిరసనగా అసెంబ్లీ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మంత్రులు ,సహచర శాసనసభ్యులతో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి.



## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థిని ఎంపిక...



**సుల్తానాబాద్: డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్) :** పెద్దపల్లి జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుల్తానాబాద్ లోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో జరిగినటువంటి టేబుల్ టెన్నిస్ పోటీలలో ప్రతిభ కనబరిచి ఈనెల 28, 29, 30 తేదీలలో హైదరాబాదులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీకి ఎంపికైన సెయింట్ మేరీస్ హై స్కూల్ విద్యార్థిని దాసోహం ఆరాధ్య ను ప్రిన్సిపాల్ ఫాదర్ శౌరెడ్డి అభినందించారు.ఈ సందర్భంగా సెయింట్ మేరీస్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఫాదర్ శౌరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడారంగంలో ను అలాగే అన్ని రంగాలలో ముందుండి విజయాలను సాధిస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తమ విద్యార్థులు సాధించే విజయాలకు సెయింట్ మేరీస్ హై స్కూల్ యాజమాన్యం గర్విస్తుందని టేబుల్ టెన్నిస్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని దాసోహం ఆరాధ్యను అభినందించారు.

# 18 నెలలో స్టేషన్ ఘనపూర్ అభివృద్ధి రూపు రేఖలు

**● స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి గత 30ఏళ్లుగా నా శాయశక్తులా కృషి ● కడియం శ్రీహరి వల్ల ఎవరికీ ఏవిధమైన ఇబ్బంది ఉండదు ● నా నియోజకవర్గ ప్రజలకు పని చేయడమే నా కర్తవ్యం ● సింగపురం ఇందిరా గారికి... నాకు ఎలాంటి విభేదాలు లేవు.. ● రాజకీయంగా నేను చేయని పదవులు లేవు ● ఇంకా నాకు ఎలాంటి పదవులు అవసరం లేదు... నాకు ఎవరితో పోటీ లేదు**





**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** రానున్న 18నెలలో స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చేస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 30ఏళ్లుగా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలు నన్ను స్వంత బిడ్డలా అక్కున చేర్చుకొని ఆశీర్వదిస్తున్నారని, వారి ఋణం తీర్చుకోలేనిదని అన్నారు. 15ఏళ్ల తర్వాత నా పై నమ్మకంతో మళ్ళీ నన్ను ఎమ్మెల్యే గా గెలిపించారని, కాబట్టి వారి నమ్మకం నిలబెట్టుకునే విధంగా పని చేస్తానని తెలిపారు. సింగపురం ఇందిరాకి నాకు ఎలాంటి అభిప్రాయబేధాలు గాని, విబేధాలు గాని లేవని తెలిపారు. రాజకీయంగా నేను చేయని పదవులు లేవని, ఇంకా నాకు ఏ పదవులు అవసరం లేదని, నాకు ఎవరితో పోటీ లేదని తేల్చి చెప్పారు. విభేదాలు సృష్టించి పని చేయాల్సిన అవసరం నాకు లేదని, నా నియోజకవర్గ ప్రజలకు పని చేయడమే నా కర్తవ్యమని స్పష్టం చేశారు. ఇక కాంగ్రెస్ పార్టీలో గాని, నియోజకవర్గంలో గాని కొత్త పాత అనే తేడాలు ఉండవని, అందరం కలిసి ఒక కుటుంబంలా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రతీ కార్యకర్త కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధనలు పాటించాలని తెలిపారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురావేయడమే మన లక్ష్యం అని అన్నారు. ఈ సంక్రాతిలోగ స్టేషన్ ఘనపూర్ గ్రామాన్ని ముఖ్యమంత్రి గారితో మున్సిపాలిటీగా ప్రకటన చేయిస్తానని దానితో పాటే మున్సిపాలిటీ అభివృద్ధికి 25కోట్ల నిధులు కూడా సీఎం గారితో మంజూరు చేపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. అదే విధంగా మున్సిపాలిటీ కేంద్రంలో 500 మంది కూర్చునే విధంగా మున్సిపాలిటీ టౌన్ హాల్ నిర్మించనున్నట్లు తెలిపారు. 26కోట్లతో ఇంటిగ్రేటెడ్ డివిజనల్ ఆఫీస్ కాంప్లెక్స్ నిర్మాణానికి మరియు 100పడకల అస్పత్రి భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి గారు ప్రత్యేక చొరవతో 100పడకల అస్పత్రి నిర్మాణానికి 4ఎకరాల ఆర్టీసీ స్థలాన్ని కేటాయించారాని దీనికి సీఎం గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 30కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయబోతున్నట్లు అలాగే నియోజకవర్గ కేంద్రంలో ఇప్పటి వరకు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లేదని కావున ఫ్లై ఓవర్ పక్కన ఉన్న రెండు ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేసుకోబోతునట్లు వెల్లడించారు. నియోజకవర్గ కేంద్రంలో విద్యార్థులకు, నిరుద్యోగులకు, యువతకు ఉపయోగపడే విధంగా అత్యాధునిక వసతులతో లైబ్రరీ నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోనే అత్యధికంగా స్టేషన్ ఘనపూర్ గ్రామానికి 250ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు అందే విధంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు చూడాలని కోరారు. ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 750కోట్ల నిధులు తెచ్చుకున్నామని, రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాలేదని స్పష్టం చేశారు. రానున్న 18నెలల్లో అంటే 2026 మే వరకు స్టేషన్ ఘనపూర్ రూపు రేఖలు మార్చేస్తానని నియోజకవర్గ ప్రజలకు మాట ఇచ్చారు. కడియం శ్రీహరి మాట తప్పే వాడు కాదని, మాట ఇచ్చాను అంటే ఖచ్చితంగా మాట నిలబెట్టుకుంటాని హామీ ఇచ్చారు. నేను అయ్యే పనిని అవుతుంది అని, కానీ పనిని కాదు అని ఖచ్చితంగా మాట్లాడుతానని అది నా స్వభావం అని తెలిపారు. కానీ అలా చెప్పడం అందరికీ నచ్చదని అన్నారు. నా పరిధిలో ఉండి న్యాయబద్ధమైన పని అయితే తప్పకుండా చేస్తానని తెలిపారు. నా వద్దకు రావడానికి ఎవరూ సంకొంచించాల్సిన అవసరం లేదని తెలిపారు. గతంలో మహిళా సంఘాలకు పెద్ద పీట వేసానని, ప్రతీ మహిళను బిడ్డలా, తల్లిలా మాత్రమే భావించానని అన్నారు. కడియం శ్రీహరి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు అభివృద్ధి జరిగింది అని చెప్పుకునే విధంగానే పని చేస్తానని వెల్లడించారు.స్టేషన్ ఘనపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, ప్రస్తుత, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగాన్ని ఖూనీ చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది

**● అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించిన కాంగ్రెస్**
**● అంబేద్కర్‌ను గౌరవిస్తూ, ఆయన ఆశయాల కోసం కృషి చేస్తుంది బిజెపి**
**● బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ వేదికగా నిన్నటి రోజున అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పనిగట్టుకొని వక్రీకరించి దుర్మార్గ రాజకీయాలు చేస్తుందని, అంబేద్కర్ ను , రాజ్యాంగాన్ని గౌరవించని చరిత్ర కాంగ్రెస్ కే ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రోజున బిజెపి జిల్లా కార్యాలయంలో కరీంనగర్ అసెంబ్లీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ భారతరత్న, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాజ్యాంగానికి తూట్లు పొడిచి, దేశంలో ఎమర్జెన్సీ రోజులు తీసుకువచ్చిందేవరని ప్రశ్నించారు. అంబేద్కర్ పై గౌరవం లేకుండా ఆయనను ఎన్నికల్లో ఓడించిన చరిత్ర కాంగ్రెస్కే ఉందన్నారు. అంబేద్కర్ లాంటి మహానీయుడి విషయంలో కాంగ్రెస్ ఎప్పుడు పనికిమాలిన రాజకీయాలు చేసి రాజకీయ పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తుందన్నారు. ఎన్నికల సందర్భంగా రాజ్యాంగాన్ని బిజెపి మారుస్తుందని, రిజర్వేషన్లు ఎత్తివేస్తుందని దుష్ప్రచారం చేసి, ప్రజల ను రెచ్చగొట్టి ఎన్నికల్లో లబ్ధి పొందడానికి నీచ రాజకీయాలు చేసిందన్నారు. నేడు మళ్లీ అదే విధంగా పార్లమెంట్ వేదికగా కేంద్రమంత్రి అమిత్ షా అంబేద్కర్ గురించి మాట్లాడిన వ్యాఖ్యలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా దుష్ట రాజకీయాలు చేస్తుందన్నారు. కాంగ్రెస్, రాహుల్ గాంధీ కుట్రలు, పనికిమాలిన రాజకీయాలు దేశ ప్రజలందరికీఅర్థమవుతున్నాయని, వారి ఆందోళన , నిరసన కార్యక్రమాలను ప్రజలు విశ్వసించే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా బిజెపి ప్రభుత్వ హయాంలోనే అంబేద్కర్ కు భారతరత్న వచ్చిందన్నారు. బిజెపి సహకారంతో అంబేద్కర్ రాజ్యసభలో అడుగుపెట్టారన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2014 నుండి అంబేద్కర్ ఆలోచన విధానాలు, ఆశయ సాధనలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు. అంబేద్కర్ ను గౌరవిస్తూ, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ముందుకు కొనసాగుతున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. ఇట్టి సమావేశంలోబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,బీజేపీ సీనియర్ నాయకులు వాసాల రమేష్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, కరీంనగర్ అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ నాయకులు ,గుంజేటి శివ,కొత్తపల్లి కౌన్సిలర్ శేకర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాంపల్లి శ్రీనివాస్, ఓ బి సి మోర్చ నాయకులు అడిచేర్ల రాజు,బీజేపీ మండల అధ్యక్షులు సంతోష్,రతన్,శేకర్,ఆవుదుర్తి శ్రీనివాస్,తనుకు సాయి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# కాంట్రాక్ట్ ఏ.ఎన్.ఎంలందరిని యధావిధిగా రెగ్యులర్ చేయాలి!



**● డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు 48 గంటల నిరసన ● వంటావార్పు చేసి కార్యాలయం ముందే నిద్రపోయిన ఏఎన్ఎంలు**
**● పరీక్ష లేకుండా రెగ్యులర్‌గా నియమించాలి**

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 19(పిసిడబ్ల్యూ న్యూస్):** వైద్య ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న రెండవ ఏఎన్ఎంలు,ఈ.సీ.ఎ ఎన్.ఎంలు, అర్బన్ హెల్త్ సెంటర్స్ ఏ.ఎన్.ఎంలు, వైద్య విధాన పరిషత్ ఏఎన్ఎంలు, హెచ్.ఆర్డి ఏఎన్ఎంలు ఇతర అన్ని రకాల ఏ.ఎన్.ఎంలను రాత పరీక్ష లేకుండ యధావిధిగా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వరంగల్ లోని డి ఎం హెచ్ ఓ కార్యాలయాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమం లో భాగంగా వంట వార్పు చేసి కార్యాలయం ముందు నిద్రపోయి నిరసన తెలిపారు. అనంతరం హనుమకొండ, వరంగల్ జిల్లాల వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకువైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర నేత, తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.యాద నాయక్ వినతి పత్రాలు అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న యాద నాయక్, జే సుధాకర్ మాట్లాడుతూ... వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ఏ.ఎన్.ఎంలు 24 సంవత్సరాల నుండి రెగ్యులర్ కాకపోవడం అత్యంత దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు,గత 24 సంవత్సరాలుగా సమస్యల పరిష్కారానికి వివిధ రూపాల్లో ఆందోళన పోరాటాలు,నిరవధిక సమ్మెలు చేసిన ప్రభుత్వం నేటికీ రెగ్యులర్ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు,గతంలో సమ్మె సందర్భంగా ఏఎన్ఎంల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్రప్రభుత్వం తేది:02-09-2023న ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేసిందని,ఈ కమిటీ ఏఎన్ఎంలతో చర్చించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి ఇవ్వాలని ఉన్న ఆ కమిటీ రిపోర్ట్ లేకుండ రాత పరీక్ష తేదీ ప్రకటించడం వెనుకాల ఉన్న అంతర్యామేమిటని అన్నారు,రాత పరీక్షను వాయిదా వేయాలని రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న 6,500 మంది ఏఎన్ఎంలు డిమాండ్ చేస్తున్నారని అందులో భాగంగానే ఈరోజు రాష్ట్రంలోని 33 జిల్లాల ముందు 48 గంటల నిరసన కార్యక్రమాలు జయప్రదంగా జరుగుతున్నట్లు యాద నాయక్ తెలిపారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రాత పరీక్షను వాయిదా వేయాలని లేనియెడల నిరవధిక సమ్మె చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సంఘాల పోరాట కమిటీ నాయకులు జే సుధాకర్, శ్రీనివాస్, సుజాత,సరోజ చంద్రకళ,ప్రభావతి, సాంబలక్ష్మి,మంజుల,పుష్పలత,విజయ కవిత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేడు డయల్ యువర్ డిపో మేనేజర్

**పరకాల, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల డిపో పరిధిలోని వివిధ మండలాల ప్రజలకు, వ్యాపారస్తులకు, ఉద్యోగులకు, విద్యార్థులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా నేడు (శుక్రవారం) డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం 12 గంటల నుండి ఒంటిగంట వరకు ఉంటుందని, కావున ప్రజలు వ్యాపారస్తులు ఉద్యోగులు, విద్యార్థులు 7382926174 కు డయల్ చేసి ఆర్టీసీ అభివృద్ధికి తమ యొక్క అమూల్యమైన సలహాలు సూచనలు అందజేయ వలసిందిగా పరకాల డిపో మేనేజర్ రవి చందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# కరీంనగర్ వీధి వ్యాపారులను ఇబ్బంది పెట్టకండి

**● వాళ్లది రెక్కాడితే డొక్కాడని పరిస్థితి**
**● వాళ్ల పొట్టకొట్టేలా వ్యవహరించకండి**
**● కరీంనగర్ సీపీ, మున్సిపల్ కమిషనర్లను కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్**



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, డిసెంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లో వీధి వ్యాపారులను వేధిస్తున్నారని పేర్కొంటూ ఈరోజు పెద్ద ఎత్తున వీధి వ్యాపారులు ధర్నా చేయడంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా ఢిల్లీలో బిజీబిజీగా కేంద్ర మంత్రి ఉన్నారు. అయితే వీధి వ్యాపారుల ధర్నా చేస్తున్న విషయాన్ని స్థానిక బీజేపీ నేతలు ఆయన దృష్టికి తీసుకొచ్చిన వెంటనే కరీంనగర్ పోలీస్ కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లకు ఫోన్ చేశారు. పొట్ట కూటి కోసం వీధుల్లో వ్యాపారం చేసుకుంటున్న వాళ్ల వస్తువులను స్వాధీనం చేసుకుంటూ, ఫైన్లు వేస్తూ ఇబ్బంది పెడుతున్న విషయాన్ని వారి దృష్టికి తీసుకొచ్చారు. "వాళ్లంతా రెక్కాడితే డొక్కాడనోళ్లు. ఫైన్ల పేరుతో వేధించకండి. వాళ్ల పొట్టకొట్టేలా వ్యవహరించకండి. మానవతా ధృకృథంతో వ్యవహరించి వాళ్లతో సామరస్య పూర్వ కంగా మెలగండి"అని కోరారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఎమ్మెల్యేలకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయాలనడం హాస్యాస్పదం!

**- తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ అయిల్ సీడ్స్, గ్రోవర్ ఫె ర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి**

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీకి వచ్చే ఎమ్మెల్యేలు తాగి వస్తున్నారు వాళ్ళకి డ్రంకెన్ టెస్టులు చేయాలనీ మీరు అనడం హాస్యాస్పదం గా ఉందని, ఆ విషయానికి వస్తే మొదట తాగుబోతుల కి బ్రాండ్ అంబాసిడర్ గా ఉన్న మీ మామ కెసిఆర్ కి మీ బామ్మర్ది కేటీఆర్ కు,మీకు చేయాలని తెలంగాణ స్టేట్ కో-ఆపరేటివ్ అయిల్ సీడ్స్ , గ్రోవర్ ఫె ర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఒక ప్రకటనలో అన్నారు. తెలంగాణ హరీష్ రావు అసెంబ్లీ లో మీ ఆందోళన బాధ చూస్తుంటే మాకు ఒక్కటి మాత్రం అర్ధం అయితాందాని, సభపతి స్థానం లో దళిత బిడ్డ గడ్డం ప్రసాద్ కుమార్ కూర్చోవడం మీరు మీ బామ్మర్ది కేటీఆర్ జిర్ణించుకోవడం లేదని, కేసీఆర్ అసెంబ్లీ కి రాకపోవడానికి కారణం కూడా ఇదే కావచ్చని ఆయన వాపోయారు. అసలు బుధవారం అసెంబ్లీ లో మీరు మా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ని డిప్యూటీ స్పీకర్ గా సంభోదించారు. ఇక్కడే తెలుస్తుంది కదా ఎవరికి టెస్టులు చేయాలి అని, అసెంబ్లీ సందర్భంగా ఈ బీఆర్ఎస్ నాయకులు రోజుకి ఒక్క అవతారం లో వస్తున్నారని ఎద్దేవా చేశారు. మీరు చేస్తున్న నాటకాలను ప్రజలు ఎవరు నమ్మరు బుధవారం బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీ కు చేతుల కి బేడీలు వెస్కొని వచ్చారు, కానీ దొరలు హరీష్ రావు మాత్రం బేడీలు వేసుకోలేదు ఇది మీ దొర పోకడలకు నిదర్శనం. హరీష్ , కేటీఆర్ యొక్క ముఖ్య ఉద్దేశం ప్రభుత్వం చేస్తున్న మంచి ని పక్క దారి పట్టించడం తప్ప ఇంకోటి కాదని చైర్మన్ పేర్కొన్నారు.





## నాగరం గ్రామంలో కార్డెన్ సెర్చ్

**పరకాల, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ జా ఆదేశాల మేరకు పరకాల ఏసిపి సతీష్ బాబు ఆధ్వర్యంలో పరకాల మండలం నాగారం గ్రామంలో ఈ రోజు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సెర్చ్ లో గ్రామంలోని అన్ని ఇండ్లను తనిఖీ చేయడం జరిగింది. ఈ సెర్చ్ లో సరైన పత్రాలు లేని, టూవీలర్లకు, వీలర్లకు జరిమానా విధించారు. అలాగే బెల్ట్ షాపులపై షాపు లలో విలువ గల మద్యం స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపి మాట్లా డుతూ.. సైబర్ నేరాల పైన అవగాహన యువత గంజాయి వంటి మత్తు పానీయాలకు బానిసలు కావద్దని సైబర్ నేలపై అవగాహన పెంచుకోవాలని రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. పరకాల సిఐ క్రాంతి కుమార్, పరకాల సబ్ డివిజన్ ఎస్సైలు, 30 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం ప్రకటనపై బీఆర్ఎస్ నోటీసులు

**హైదరాబాద్,డిసెంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి పేరుతో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకువస్తున్నది. ఈ నేపథ్యంలో భూ భారతి చట్టంపై వివిధ పత్రికల్లో ఫుల్ పేజీ ప్రకటనలు గుప్పించింది. దీనిపై బీఆర్ఎస్ పార్టీ సభా హక్కుల ఉల్లంఘన నోటీసులు ఇచ్చింది. శాసనసభ హక్కులను రక్షించాలని స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ శాసనసభా పక్షం కోరింది. డిసెంబర్ 19న (గురువారం) దినపత్రికల్లో చట్టానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటనలు ఇచ్చిందని, ఆమోదం పొందని బిల్లును చట్టంగా ప్రకటించడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. పత్రికల్లో భారీ ప్రకటనల ద్వారా ప్రజలను ప్రభుత్వం తప్పుదోవ పట్టించిందని పేర్కొంది. శాసనసభలో చర్చ దశలో ఉన్న బిల్లును చట్టంగా పేర్కొనడంతో భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 245 ప్రకారం సభా హక్కులకు హాని జరిగిందని తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త రెవెన్యూ చట్టం 'భూ భారతి'తో రెవెన్యూ రికార్డుల నిర్వహణలో అనేక మార్పులు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రతి భూ కమతానికి ఆధార్ తరహాలో 'భూదార్' నంబర్‌ను కేటాయించనున్నారు. ఇకపై భూ క్రయవిక్రయాలు జరిపే సమయంలో ముందుగా ఆ భూమిని సర్వే చేయించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ధరణి పోర్టల్‌లో అందుబాటులో ఉన్న 'ఇన్‌స్టెంట్ మ్యుటేషన్'ను కొత్త చట్టంలోనూ కొనసాగించారు. క్రయవిక్రయాల సమయంలో రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక మ్యుటేషన్ కూడా పూర్తవుతుంది. కానీ, వారసత్వంగా జరిగే భూముల బదిలీ (ఫౌతీ)లో కొత్త నిబంధన తీసుకొచ్చారు. తాసిల్దార్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ జరిగినా.. మ్యుటేషన్ చేసే అధికారాన్ని మాత్రం ఆర్డీవోకు అప్పగించారు. నిర్ణీత కాలంపాటు (30 రోజులు) మ్యుటేషన్ చేయకుండా నిలిపివేస్తారు. ఆలోగా ఆ భూమి పై ఎలాంటి ఫిర్యాదులు రాకపోతే ప్రక్రియ పూర్తి చేస్తారు. కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38-ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హకులపై మ్యుటేషన్ అధికారాలను ఆర్డీవోకు కట్టబెట్టారు. ఇప్పటివరకు ధరణి పోర్టల్‌లో మొత్తం 33 మాడ్యూళ్లు ఉండగా.. భూభారతిలో వాటిని 6కు తగ్గించనున్నారు. భూమి పట్టాలో కేవలం రైతు పేరు మాత్రమే ఉండగా.. ఇకపై అనుభవదారు కాలమ్ సహా మొత్తం 11 కాలమ్‌లు ఉంటాయి. పార్ట్-బీ కేసులు పరిష్కారమైనవారి వివరాలను భూ రికార్డుల్లో ఎక్కించి, పాస్ బుక్ ఇచ్చేలా మార్పులు చేశారు. తాసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్లకు అధికారం ఇచ్చారు. సాదాబైనామాల క్రమబద్ధీకరణ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. గ్రామ కంఠం, ఆబాదీలకు హకుల రికార్డును రూపొందిస్తుంది. 2014 వరకు సబ్ రిజిస్ట్రార్ల వద్ద రికార్డుల్లో ఉన్న 'ప్రభుత్వ భూముల' వివరాలను ప్రస్తుతం ధరణిలో ఉన్న డాటాతో సరిపోల్చనున్నట్టు ప్రభుత్వం చెప్తున్నది. ఆయా సర్వే నంబర్లలోని భూములన్నింటినీ ప్రభుత్వ భూములుగా పరిగణించి నిషేధిత జాబితాలో చేర్చుతామని తెలిపింది. దీంతో 2014కు ముందు పొరపాటున ప్రభుత్వ భూమిగా నమోదై.. 2014 తర్వాత వివాదం ముగిసి, పట్టాభూమిగా మారిన భూములన్నీ ఇప్పుడు మళ్లీ నిషేధిత జాబితాలోకి చేరనున్నాయి. కొత్త రెవెన్యూ చట్టానికి సంబంధించిన నియమ నిబంధనలను 3 నెలల్లో తీసుకురానున్నారు.




# విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

**● షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం హనుమకొండ బహిరంగ విచారణ ● షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 135 దరఖాస్తుల స్వీకరణ ● ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్**



**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు. హనుమకొండ కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో గురువారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ.. షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 135 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు, ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు , వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు హనుమకొండ ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు.అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు. వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని హనుమకొండ, మహబూబాబాద్, ములుగు, భూపాల్ పల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు.

### హసన్పర్తి మండలం సుబ్బాయ పల్లి ఎస్సీ కాలనీ సందర్శన

హసన్పర్తి మండలం సుబ్బాయపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసు కున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ శ్రీధర్, వరంగల్ ఉమ్మడి జిల్లాల డిఎస్సి డివో , ఎస్ డబ్ల్యూ ఓ లు, ఎస్సీ, ఎస్టి, విజిలెన్స్ కమిటీ మెంబర్ ఈవి శ్రీనివాస్ రావు, పలువురు జిల్లా అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అమిత్ షాను వెంటనే కేంద్ర మంత్రి వర్గం నుంచి సస్పెండ్ చేయాలి!

**● అంబేద్కర్‌ని అవమానించిన బీజేపీ పార్టీ వెంటనే దేశప్రజలకు క్షమాపణ చెప్పాలి**

**హనుమకొండ ప్రతినిధి: డిసెంబర్ 19(పీసీడబ్ల్యూ న్యూస్):** భారత దేశ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని అవమానకరంగా మాట్లాడిన కేంద్ర మంత్రి అమిత్ షా ని, వెంటనే కేంద్ర మంత్రిమండలి నుంచి భర్తరఫ్ చేయాలని కోరుతూ.. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్యే నాయిని రాజేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రె పార్టీ SC సెల్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఆధ్యర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పులమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం అమిత్ షా దిష్టిబొమ్మ దహనం చేశారు అనంతరం ర్యాలీగా సుబేదారి పోలీస్ స్టేషన్ వరకు పాదయాత్రగా వెళ్లి అమిత్ షా మీద చట్టపైరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ చైర్మన్ షమి మక్తర్ కి ఎస్సీ కులాలన్నింటికీ న్యాయం జరిగేలా సుప్రీంకోర్టు ఆదేశాలను అనుసరిస్తూ ఎస్సీ వర్గీకరణ పరదేశికంగా ఆలస్యం కాకుండా వర్గీకరణ చేయాలని కొందరు ఉద్యోగస్తులు ప్రజాప్రతినిధులు వర్గీకరణకు వ్యతిరేకంగా జనాభా నిష్పత్తిని మార్చే ప్రక్రియ చేస్తున్నారని వారిని కట్టడి చేసి అందరికీ న్యాయం జరిగేలా చూడాలని వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రవీందర్ యాదవ్,మైనార్టీ విభాగం చైర్మన్ అజీజ్,డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మారెడ్డి, స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ శ్వేత,బాబు,ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు ఆరూరు సాంబయ్య తాళ్లపల్లి విజయ్,భీమ వినయ్ ఎంవి రాజు ఆనంద్ పాల్ అడ్వకేట్ మహేందర్ భాస్కర్ రమేష్,కిరణ్,నరేందర్,మహిళా నాయకురాలు తాళ్లపెల్లి మేరీ సుధాకర్,రాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు కల్పించాలని కమిషన్‌కు వినతి

**● జాతీయ కార్యదర్శి షెడ్యూల్డ్ కులాల కుల పరిరక్షణ సమితి పసునూరి మనోహర్**



**హనుమకొండ ప్రతినిధి, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** షెడ్యూల్డ్ కులాలలోని 59 కులాలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు వర్తింప చేయాలని జస్టిస్ షమీం అక్తర్ ఏకసభ్య కమిషన్ కి జాతీయ కార్యదర్శి షెడ్యూల్డ్ కులాల కుల పరిరక్షణ సమితి పసునూరి మనోహర్ వినతి పత్రము అందజేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గతంలో దేవేందర్ సింగ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ కేసు జస్టిస్ రామచందర్ రాజ్ కమిషన్ నివేదిక 1997 జస్టిస్ ఉషా మేర కమిషన్ నివేదిక 2008 ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల రిజర్వేషన్ హేతుబద్ధీకరణ చట్ట ప్రకారం 2000 సంవత్సరం వీటి ఆధారంగా ఎస్సీలను వర్గీకరించాలని, గురువారం హనమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ కి షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శిగా వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. షెడ్యూల్ కులాలలో జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

# కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి..!

**హనుమకొండ, డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** కేంద్ర హోం మంత్రి అమిత్ షా నిండు పార్లమెంట్ లో అంబేద్కర్ ని అవమానించినందుకు అమిత్షా ని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడివరంగల్ జిల్లా అధికార ప్రతినిధి పసునూరి మనోహర్ డిమాండ్ చేశారు. గురువారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు నివాళు లర్పించిన అనంతరం వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి భారత రాజ్యాంగాన్ని రచించి ఈ దేశానికి అందించిన మహానుభావుడిని అవమానించడం అమిత్ షాకు తగదని, అంబేద్కర్ పెట్టిన బిక్ష వల్లనే ఈరోజు ఎంపీగా, మంత్రి పదవి హొదాలో ఉంటున్న విషయం మర్చిపోవద్దు అన్నారు. అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకెళ్ళుటలో కేంద్ర ప్రభుత్వము విఫలమైనది కేంద్ర ప్రభుత్వము మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయుట కొరకే అంబేద్కర్ను అవమానిస్తూ రాజ్యాంగాన్ని కాలరాయాలను ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. అమిత్ షా వెంటనే దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు 62వవ డివిజన అధ్యక్షుడు పాలడుగుల ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాన పట్ల రావు, కుమ్మరి జయరావు, కొమురవెల్లి రమేష్, పొలిమేర గోపి తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలో భక్తులకు మధ్య వ్యత్యాసం మంచిది కాదు : శ్రీనివాస్‌గౌడ్

**అమరావతి,డిసెంబర్ 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమలకు వచ్చే భక్తుల మధ్య వ్యత్యాసం చూపిస్తే అది మంచి పద్ధతి కాదని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం శ్రీనివాస్‌గౌడ్ తిరుమలను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారిని దర్శించుకుని మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయం బయట ఆయన మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో అవలంభిస్తున్న వైఖరిని తప్పుబట్టారు. దర్శనాలు, గదుల కేటాయింపులో తెలంగాణ భక్తులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రెండు రాష్ట్రాల మధ్య ఉన్న ఏకైక అనుసంధానం తిరుమలేనని పేర్కొన్నారు. గడచిన పది సంవత్సరాల తరువాత ఇరురాష్ట్రాల ప్రజలను టీటీడీ సమానంగా చూడడం లేదని ఆరోపించారు. తిరుమలలో సామాన్యులకు, రాజకీయ నాయకులకు, వీఐపీలకు ఇచ్చే గౌరవంలో చాలా వ్యత్యసం కనబడుతుందని విమర్శించారు. అనుభవం ఉన్న చంద్రబాబు వీటిని గుర్తించి సరిచేయవలిసి అవసరం ఉందని సూచించారు. తెలంగాణలో ఎక్కువగా లబ్ధిపొందింది ఆంధ్రవారేనని, కాంట్రాక్టర్లు, బిల్డర్లు వాళ్లే ఉన్నారని, ఆర్థికంగా బలపడ్డవారిలో ఆంధ్రవారే ఎక్కువగా ఉన్నారని వెల్లడించారు.